మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శనివారం
01-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 176
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాడ మాసం, శనివారం, తిథి : త్రయోదశి రా.11.07 వరకు, నక్షత్రం: అనురాధ, మ : 03.04 వరకు, వర్జ్యం: సా.08.15-09.44 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.33-08.25 వరకు, రాహుకాలం: ఉ.09.04-10.42 వరకు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో యూసీసీ బిల్లు!

- ప్రతిపక్షాలు యూసీసీకి వ్యతిరేకంగా ముస్లింలను రెచ్చగొడుతున్నాయి
- యూసీసీపై ప్రధాని కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, జూన్ 30 : ఈ వారం ప్రధాని నరేంద్రమోడీ 'యూనిఫాం సివిల్ కోడ్' (యూసీసీ)పై భోపాల్‌లో ఓ సభలో కామెంట్స్ చేసినప్పటి నుంచి దీనిపై చర్చ మొదలైంది. ముఖ్యంగా ముస్లిం వర్గాల నుంచి దీనిపై ప్రధానంగా వ్యతిరేకత వస్తోంది. అయితే ప్రతిపక్షాలు యూసీసీకి వ్యతిరేకంగా ముస్లింలను రెచ్చగొడుతున్నాయని ప్రధాని అన్నారు. ఇదిలా ఉంటే ప్రధాని వ్యాఖ్యల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం యూసీసీని తీసుకువచ్చేందుకు సిద్ధమైనట్లు ..మిగతా 2లో

జనసేన జెండా ఎగరాలి

గెలుపోటములు ఉండవు.. ప్రయాణం తప్ప : పవన్

అల్లూరి, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్‌కు వందనాలు చెబుతూ..

అభివృద్ధి జరగాలన్నా, అరాచకాలు ఆగాలన్నా వైసీపీ పోవాలి

సైలెన్సర్లు బిగించుకోకపోతే, మంత్రుల చిట్టా విప్పుతా

ఉభయగోదావరి జిల్లాల్లో జనసేన జెండా ఎగరాలి

పవన్ సమక్షంలో జనసేనలో చేరిన తోట సుధీర్

వైసీపీని ఓడించడం పెద్ద పనేమీ కాదు: పవన్ కళ్యాణ్

భీమవరం, జూన్ 30 (మనం న్యూస్): ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో జనసేన జెండా ఎగరాలని జనసేనాని పవన్‌కల్యాణ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వారాహి యాత్రలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో పర్యటించారు. శుక్రవారం భీమవరంలో నిర్వహించిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యాలు చేశారు. అల్లూరి, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్‌కు వందనాలు చెబుతూ తన ప్రసంగం ప్రారంభించిన పవన్ కళ్యాణ్.. ఆయన కార్యకర్తలు, నేతలను ఉద్దేశించి మాట్లాడారు. కాకినాడలో నేరస్థులను ఎదుర్కోవాలంటే చట్టం తెలిసిన బలమైన నాయకుడు కావాలని ఆకాంక్షించారు. ఇక గోదావరి జిల్లాల్లో వైసీపీకి ఒక్క సీటు కూడా రాకూడదన్నారు. ఇది కష్టమేనని తెలుసు.. అయినా కూడా లక్ష్య సాధన దిశగా అందరూ పనిచేయాలని కోరారు. తాను అమ్ముడుపోవాలనుకుంటే అది చాలా తేలికైన పని అని చెప్పు కొచ్చారు. వ్యక్తిగతంగా ఏ పదవో.. ఏ మంత్రి పదవో అడిగితే సరిపోతుందన్నారు. కానీ తాను ఆలోచించేది కార్యకర్తల కోసమేనని స్పష్టం చేశారు. తనకు నిరాశ నిస్పృహలు ఉంటాయి.. కానీ కొంతమంది నాయకుల రాక వలన కొత్త ఉత్సాహం వస్తుందని పవన్‌కల్యాణ్ చెప్పుకొచ్చారు. వైసీపీ జెండా ఎగరకూడదన్నది.. ఎవరెస్ట్ ఎక్కడం కంటే ఎంతో సులభమన్నారు. కాకినాడ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, కాకినాడ కో ఆపరేటివ్ ..మిగతా 2లో

యువతతోనే దేశానికి విశ్వఖ్యాతి

ఢిల్లీ యూనివర్శిటీ శతజయంతి ఉత్సవాల ముగింపు

స్నాతకోత్సవంలో ప్రసంగించిన ప్రధాని మోడీ

విద్యా, సాంకేతిక, శాస్త్ర రంగాలలో ఎప్పుడూ భవిష్యత్తును పరిగణనలోకి తీసుకుని విధానాలను రూపొందించుకోవాలి : ప్రధాని

న్యూఢిల్లీ, జూన్ 30 : విద్యారంగంలో గత కొద్ది సంవత్సరాలుగా గణనీయ సత్ఫలితాలు కనబడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఇటీవలి కాలంలో చేపట్టిన భవిష్యదార్శనిక విధానాలు, తీసుకున్న నిర్ణయాలతో భారతీయ విశ్వవిద్యాలయాలకు ప్రపంచ స్థాయి గుర్తింపు దక్కిందని చెప్పారు. శుక్రవారం ప్రధాని మోడీ ఇక్కడి ఢిల్లీ యూనివర్శిటీ శతజయంతి ఉత్సవాల ముగింపు దశలో జరిగిన స్నాతకోత్సవంలో ప్రసంగించారు. విద్యారంగంలో ఘననీయ మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. తాజా క్యూఎస్ గ్లోబల్ ర్యాంకింగ్లలో 45 భారతీయ వర్శిటీలు చోటుచేసుకున్నాయని, 2014లో ఈ సంఖ్య 12గా ఉండేదని తెలిపారు. అదే విధంగా ఐఐటిలు, ఐఎంఎస్‌ల, ఐఐఐఎంఎస్‌ల, ఎన్ఐటిల సంఖ్య కూడా దేశవ్యాప్తంగా పెరిగిందన్నారు. నవ భారత నిర్మాణ దిశలో ఇటువంటి విద్యాసంస్థల ఏర్పాటు ఇతోధికంగా పెరగడం మంచి పరిణామం అవుతుందని తెలిపారు. తాను ఇటీవల అమెరికాకు వెళ్లినప్పుడు ప్రపంచస్థాయిలో భారతదేశం పట్ల గౌరవం ఇనుమడించిందని గ్రహించినట్లు, దీనికి కారణం ఇక్కడి మన యువత సమర్థత, ప్రతిభలకు విశ్వస్థాయిలో విశ్వాసం పెరగడమే అన్నారు. ఇదంతా కూడా యువతరం ప్రతిభ ప్రాతిపదికన తలెత్తిన పరిణామం అన్నారు. విద్యా, సాంకేతిక, శాస్త్ర రంగాలలో ఎప్పుడూ భవిష్యత్తును పరిగణనలోకి తీసుకుని విధానాలను రూపొందించుకోవాలి. కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది. దీనిని తాము ఆచరించడం వల్ల సరైన రీతిలో ఇక్కడి ..మిగతా 2లో

వారి వేదన చూసి.. హృదయం చలించింది

ప్రతి ఒక్కరి ముఖం.. సాయం కోసం అర్థిస్తున్నట్లు కనిపిస్తోంది

రాష్ట్రంలో శాంతిస్థాపన అత్యవసరం

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

2

రాజీనామా వెనక్కు..!

సీఎం 'రాజీనామా'పై మణిపుర్‌లో హైడ్రామా..

రాజీనామా లేఖను తనకు తానే చింపేసుకున్న సీఎం ఎన్.బీరేన్ సింగ్

2

పోలవరం పోరుకేక.. నిర్వాసితుల 'కడుపు మంట'

ముంపు గ్రామాల ప్రజలను ముంచేశారు

నిర్వాసితులను గాలికొదిలేసి నిధులు మెక్కేశారు

దీనిని సంక్షేమ పాలన అంటారా అని ప్రశ్నించిన లెఫ్ట్

11వ రోజుకు చేరుకున్న పోరేకేక యాత్ర

ప్రభుత్వాల తీరుపై మండిపడ్డ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ఏలూరు, జూన్ 30 (మనం న్యూస్): పోలవరం ప్రాజెక్ట్ కోసం ఉన్న ఇంటిని, పొలాలను ప్రభుత్వాలకు ఇస్తే... నిలువు నీడ లేకుండా రోడ్డున పడేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను, నిర్వాసితులు పడుతున్న కన్నీటి కష్టాలను భరించలేక వారి కడుపు మంటను రాష్ట్ర ప్రజలందరికీ తెలుపుతూ సాగుతున్నది నిర్వాసితుల మహాపాదయాత్ర. ముంపుగ్రా మాల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా వారిని రోడ్డున పడేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. పోలవరం కోసం తమ భూములను ఇళ్లను త్యాగం చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చే పరిహారం ఇదా అని ప్రశ్నించారు. 11వ రోజు పోరుకేక యాత్ర బుట్టాయ గూడెం నుంచి శుక్రవారం ప్రారంభం అయ్యింది. సిఐటియూ నేత గఫూర్ తదితరులు వెంటరాగా యాత్ర సాగింది. పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడం చేతకాకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గద్దె దిగిపోవాలని విమర్శించారు. నాలుగేళ్ల పాలనలో జగన్ నిర్వాసితుల గోడు పట్టించుకోలేదని, బిల్లులు రాక ఇళ్ల నిర్మాణం ఆగి పోయిందన్నారు. వేల కోట్ల పోలవరం నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంబానీ, అదాని భజన చేస్తూ నిర్వాసి తుల సమస్యలను పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. నిర్వాసితులను బలవంతంగా తరలించడం దుర్మార్గమ న్నారు. వసతులు లేని పునరావాస కాలనీల్లో నిర్వాసితులు దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రెయినేజీ వంటి కనీస సౌకర్యాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్న నిర్వాసితు లకు కనీస చిరునామా కూడా కరువైందని ..మిగతా 2లో

సాహితీ ఫార్మా కంపెనీలో భారీ అగ్నిప్రమాదం

పేలుడుకు భారీగా ఎగిసి పడ్డ మంటలు

ఇద్దరు కార్మికులు మృతి

ఏడుగురికి తీవ్ర గాయాలు

ఘటనలో మృతి చెందిన వారికి రూ.25 లక్షల పరిహారం

ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మంత్రి అమర్‌నాథ్



అనకాపల్లి, జూన్ 30 (మనం న్యూస్): జిల్లాలోని అచ్యుతాపురం ఫార్మాసిటీలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. సాహితీ ఫార్మా కంపెనీలో పేలుడు సంభవించి ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. భారీగా మంటలు ఎగిసిపడడంతో స్థానికులు పరుగుల తీసారు. కంపెనీలో రియాక్టర్ పేలడంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో కార్మికులు భయంతో బయటకు పరుగులు తీశారు. ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు వ్యాపించాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేసేందుకు యత్నిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. పలువురు మంటల్లో చిక్కుకున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే చుట్టు పక్కల మరిన్ని కంపెనీలు ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. సమీపంలోని స్టీల్ ..మిగతా 2లో



జాతీయ స్థాయి రెఫరల్ ఆసుపత్రిగా బర్డ్

ప్రపంచస్థాయి వసతులతో పేదలకు ఉచిత సేవలు

ఇలాంటి సమ్మిట్లతో నూతన వైద్యులకు ఎంతో ఉపయోగం

ఆపరేటివ్ ఆర్థో ప్లాస్టీ జాతీయ సమ్మిట్ ప్రారంభసభలో టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి

4

అభివృద్ధి నిల్

హరిజనవాడ చూస్తే అభివృద్ధి ఎలా ఉందో చెప్పొచ్చు

ఐదురోజుల నుంచి మంచినీళ్లు లేకున్నా పట్టింపు లేదు

పర్యటనలో విమర్శలు గుప్పించిన టిడిపి నేత దేవినేని

వివరాలు.. 2లో

సోషల్ మీడియా కట్టడి అవసరం

సోషల్ మీడియా నిబంధనల్లో సంస్కరణలు

జూలై 5న విజయవాడలో సెమినార్

సోషల్ మీడియాపై న్యాయ, పోలీస్ వ్యవస్థల్లో సమీక్షలు

జుగుప్సాకరమైన పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు

వ్యక్తిత్వ హననం జరుగుతోంది: వాసిరెడ్డి పద్మ

అమరావతి, జూన్ 30 (మనం న్యూస్): సోషల్ మీడియా నిబంధనల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మహిళ కమిషన్ అధ్యక్షురాలు వాసిరెడ్డి పద్మ తెలిపారు. శుక్రవారం సచివాలయంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ మహిళలపై పైశాచికత్వానికి పరాకాష్టగా సోషల్ మీడియాలో పోస్టింగులు ట్రోల్ చేయడం రాతియుగంలో కూడా లేని హీనత్వాన్ని తలపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా సెలబ్రిటీలు, రాజకీయ ..మిగతా 2లో

జూలై 4న చిత్తూరులో సీఎం జగన్ పర్యటన

అమరావతి, జూన్ 30 (మనం న్యూస్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జూలై 4వ తేదీన చిత్తూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 10 గంటలకు చిత్తూరు చేరుకుంటారు. చిత్తూరు విజయా డెయిరీ వద్ద అమూల్ సంస్థ ఏర్పాటు చేసే నూతన యూనిట్కు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత పోలీస్ పెరేడ్ మైదానంలో బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. అనంతరం క్రిస్టియన్ మెడికల్ కళాశాల (సీఎంసీ) ఆవరణలో 300 పడకల ఆస్పత్రికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి బయలుదేరి తిరిగి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

మంచిమాట

నేను అదృష్టాన్ని నమ్ముతాను. ఎందుకంటే నేనెంత కష్టపడితే అది నన్నంతగా వరిస్తుంది. అదృష్టం మన నుదుటన ఉండదు మన కృషితోనే ఉంటుంది.

శుభోదయం

యువతతోనే దేశానికి విశ్వఖ్యాతి

(మొదటిపేజీ తరువాయి)

విద్యాసంస్థలకు ప్రాధాన్యత పెరిగిందని, ఇది మన యువతకు, తద్వారా నవభారత నిర్మాణ క్రమానికి ఊతం అందిస్తుందన్నారు. తమ అమెరికా పర్యటనలో కుదిరిన పలు ఒప్పందాలతో ఇక్కడి యువతకు మరింత మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడి యువతరానికి బోలెడు సరికొత్త అవకాశాలు దక్కుతాయి. ఇటు భూమి మొదలుకుని అటు అంతరిక్షం వరకూ వివిధ రంగాలలో బహుముఖ స్థాయిలో యువ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. దీనితో వారికి సరైన భవిత మల్చుకునే రీతిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయని ప్రధాని తెలిపారు. సెమి కండక్టర్లు, కృత్రిమ మేధ (ఎఐ) వంటి క్షేత్రాలలో కూడా ప్రతిభగల వారిని సముచిత అవకాశాలు వరిస్తాయని తెలిపారు. మైక్రాన్, గూగుల్ వంటి ఐటి దిగ్గజ సంస్థలు దేశంలో భారీ పెట్టుబడులకు ముందుకు రావడం కీలక విషయం అన్నారు. అమెరికాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా భారతీయ యువత తన ప్రతిభను చాటుకుంటూ ఆయా దేశాల జనజీవన స్రవంతిలో కీలక భాగం కావడం గణనీయ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఢిల్లీ యూనివర్శిటీ వివిధ జీవన అంశాల దిశలో సరైన సేవలను అందించి విశిష్ట సంస్థగా నిలిచిందని ప్రశంసించారు. ఈ వర్శిటీ కేవలం విద్యాసంస్థనే కాకుండా ఓ ఉద్యమంగా చైతన్యవేదికగా నిలిచిందని తెలిపారు. ఢిల్లీ వర్శిటీ స్నాతకోత్సవానికి వెళ్లే దశలో ప్రధాని మోడీ కొద్ది సేపు మెట్రోరైలులో వెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు.

వారి వేదన చూసి.. హృదయం చలించింది

ఇంఫాల్, జూన్ 30: హింసాత్మక ఘటనలతో ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే స్థానికంగా పర్యటిస్తోన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శుక్రవారం బిష్ణుపుర్‌లోని రెండు పునరావాస శిబిరాలను సందర్శించారు. అక్కడ తలదాచుకుంటోన్న బాధితులను పరామర్శించారు. వారి ఆవేదనతో తన హృదయం చలించిపోయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిస్థాపన అత్యవసరమని పేర్కొంటూ.. ఈ దిశగా అందరి ప్రయత్నాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. 'మణిపుర్‌లో హింసాకాండ కారణంగా ఆత్మీయులను, ఆస్తులను కోల్పోయిన వారి వేదన హృదయ విదారకంగా ఉంది. ప్రతి ఒక్కరి ముఖం.. సాయం కోసం అర్థిస్తున్నట్లు కనిపిస్తోంది. శాంతిస్థాపనే ఇప్పుడు రాష్ట్రంలో అత్యంత ముఖ్యమైన విషయం. ప్రజల జీవితాలు, జీవనోపాధికి భద్రత కల్పించడం అత్యవసరం. ఈ దిశగా మన ప్రయత్నాలన్నీ ఏకం కావాలి' అని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మణిపుర్ సమగ్రత సమన్వయ కమిటీ, యునైటెడ్ నాగా కౌన్సిల్, ఎస్టీ డిమాండ్ కమిటీ తదితర పౌర సంఘాల సభ్యులతోనూ భేటీ అయ్యారు. ఇదిలా ఉండగా.. రాహుల్ గాంధీ కాన్వాయ్ను గురువారం పోలీసులు మార్గమధ్యలో అడ్డుకున్న విషయం తెలిసిందే. ఘర్షణలకు కేంద్ర బిందువైన చురాచంద్పుర్ జిల్లాకు బయల్దేరిన ఆయన్ను మార్గ మధ్యంలో పోలీసులు నిలువరించారు. దీంతో ఆయన రోడ్డు మార్గంలో కాకుండా హెలికాప్టర్లో చురాచంద్పుర్కు చేరుకున్నారు. అక్కడి పునరావాస శిబిరంలో తలదాచుకుంటున్నవారిని పరామర్శించారు. నేడు బిష్ణుపుర్లో పర్యటిస్తోన్నారు. మరోవైపు రాహుల్ మణిపుర్ పర్యటనపై బీజేపీ నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రాజీనామా వెనక్కు..!

ఇంఫాల్, జూన్ 30: జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో శుక్రవారం నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉద్రిక్త పరిస్థితులకు బాధ్యతవహిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే, ఈ నిర్ణయాన్ని మద్దతుదారులు తీవ్రంగా వ్యతిరేకించడంతో చివరి నిమిషంలో ఆయన మనసు మార్చుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా తాను రాజీనామా చేయడం లేదని బీరేన్ సింగ్ ట్విటర్లో వెల్లడించారు. ఈ క్రమంలోనే చించేసిన రాజీనామా పత్రం సోషల్మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ రాజీనామా చేయనున్నట్లు ఈ ఉదయం నుంచి వార్తలు వచ్చాయి. మధ్యాహ్నం 3 గంటలకు ఆయన రాజ్భవన్కు వెళ్లి గవర్నర్ అనసూయ ఉకియ్తో భేటీ కానున్నట్లు పలు మీడియాల్లో కథనాలు వచ్చాయి. ఈ వార్తలు బయటకు రాగానే సీఎం నివాసానికి మహిళా మద్దతుదారులు పోటెత్తారు. ముఖ్యమంత్రి తన నిర్ణయాన్ని మార్చుకోవాలని నినాదాలు చేశారు. తాము సీఎంను వెళ్లనివ్వబోమంటూ మానవహారంలా ఏర్పడ్డారు. ఈ క్రమంలోనే ఈ మధ్యాహ్నం ఇంఫాల్లోని తన నివాసం నుంచి కాన్వాయ్లో బయటకు వచ్చిన సీఎం బీరేన్ సింగ్ మద్దతుదారులకు అభివాదం చేశారు. అయితే, కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా మహిళలు ఆయనను అడ్డుకున్నారు. దీంతో ఆయన తిరిగి తన నివాసం లోపలికి వెళ్లిపోయారు. ప్రజల నుంచి వస్తున్న మద్దతు చూసి ఆయన తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఈ క్రమంలోనే చించేసిన రాజీనామా పత్రాలు కన్పించడం గమనార్హం. వీటిని మహిళా మద్దతుదారులు చించినట్లు కొన్ని వీడియాలు బయటికొచ్చాయి. సీఎం చేతుల్లోనుంచి రాజీనామా లేఖను లాక్కుని వారు చించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇంఫాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో యూసీసీ బిల్లు!

(మొదటిపేజీ తరువాయి)

తెలిసింది. వచ్చే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో 'యూనిఫాం సివిల్ కోడ్' బిల్లును తీసుకువచ్చేందుకు కేంద్రం ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన బిల్లును ముందుగా పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ముందు ప్రవేశపెట్టబోతున్నట్లు సమాచారం. ఈ అంశంపై లాకమిషన్, కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ వారి అభిప్రాయాలను తెలియజేయాలని జూన్ 14న నోటీస్ జారీ చేసింది. ఈ మేరకు జూలై 3న లాకమిషన్, న్యాయ మంత్రిత్వ శాఖ ప్రతినిధులు సమావేశం కానున్నారు. ఇందులో సభ్యుల అభిప్రాయాలు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, చట్టం, న్యాయం వంటి అంశాలు చర్చించబోతున్నారు. జూలై మూడో వారంలో జరగబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో బిల్లును సభలో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్లో బీజేపీ కార్యకర్తల సమావేశంలో యూసీసీపై ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం రెండు చట్టాలపై ఎలా నడుస్తుందని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు యూసీసీకి మద్దతు ఇచ్చిందని, రాజ్యాంగం కూడా ప్రజలందరికి సమాన హక్కులు ఉండాలని చెబుతోందని ప్రధాని అన్నారు. ఇదిలా ఉంటే వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే మోడీ యూసీసీని తీసుకువచ్చారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలా చేస్తుందని ఆరోపించింది.

జనసేన జెండా ఎగరాలి

(మొదటిపేజీ తరువాయి)

అర్బన్ బ్యాంక్ వైస్ ఛైర్మన్ తోట సుధీర్ శుక్రవారం భీమవరంలో జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. వైసీపీ గెలవకూడదు అనడానికి ఎన్నో కారణాలు

ఉన్నాయి. వైసీపీ పాలనలో యువతకు ఉపాధి లేదు.. రైతులకు లాభం సంగతి పక్కన పెడితే కనీసం గిట్టుబాటు ధర దక్కడం లేదు. గిట్టుబాటు కల్పించకపోగా ప్రతి బస్తాకీ రూ.వంద చొప్పున దోచుకుంటున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయి. ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారు. సగటు యువతకు ఉపాధి, రైతుకి గిట్టుబాటు ధర లాంటివి సాధించాలంటే చట్టాల మీద అవగాహన ఉన్న వ్యక్తుల సమూహం అవసరం. తోట సుధీర్ లాంటి వ్యక్తుల రాకతో పార్టీ బలంగా పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నేరస్తులను ఎదుర్కోవాలంటే చట్టాల మీద అవగాహన ఉన్న వ్యక్తుల మద్దతు అవసరం అని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను అధిగమించి ముందుకు వెళ్లాలన్నా చట్టాల మీద సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులు కావాలన్నారు. రాజకీయాల్లోకి పోరాట పటిమ, విలువలు ఉన్న వారు రావాలన్నది తన ఆకాంక్ష అని అన్నారు. ప్రముఖ న్యాయవాది తోట సుధీర్ లాంటివారు జనసేన పార్టీలో చేరికతో అది నెరవేరిందన్నారు. సుధీర్ తో వ్యక్తిగత సాన్నిహిత్యం ఉన్నా ఎప్పుడూ రాజకీయాల్లోకి రమ్మని ఆహ్వానించలేదు. వారి కుటుంబం మొత్తం మద్దతు ఇచ్చి పంపారు. ఆయనతోపాటు పార్టీలో చేరేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ 5 వేల మందిని కదిలించే శక్తి ఉంది. వచ్చే ఎన్నికల్లో కాకినాడలో జనసేన జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో అమ్ముడుపోవడం తేలిక. నా మటుకు నాకు పుట్టిన నేల బాగుండాలి.. దేశం బాగుండాలి అన్న కోరిక తప్ప మరే కోరికా లేదు. అడ్డదారులు తొక్కకుండా నిజాయతీగా రాజకీయాలు చేయడం చాలా కష్టం. ఆ విధంగా నిలబడ్డాం కాబట్టే ఈ రోజు ప్రతి ఒక్కరూ మన వైపు వస్తున్నారని పవన్ కల్యాణ్ వ్యాఖ్యా నించారు. అమాయకులను చిన్నాభిన్నం చేస్తున్న శక్తులతో పోరాడుతున్నానని అన్నారు. పదేళ్ల నుంచి జనసేన పోరాటం సాగుతోందని.. తనకు గెలుపోటములు ఉండవని, ప్రయాణమే ఉంటుందని చెప్పారు. ప్రజల జీవితాల్లో మార్పు కోసం జనసేన పోరాటం చేస్తోందన్నారు. భూమిలో విత్తనం పెడితే.. పోరాటం చేసి పైకి ఎదుగుతుందని పేర్కొన్నారు. పచ్చని చెట్లు కూడా మౌన పోరాటం చేసే విధంగా రాష్ట్రంలో పరిపాలన ఉందని ఆరోపించారు. ఒక వైసీపీ ఎమ్మెల్సీ దళితుడైన తన కారు డ్రైవర్‌ను చంపేసి, డోర్ డెలివరీ చేసినా.. తన అక్కని వేధిస్తున్నారని అడ్డుకున్నందుకు 14 ఏళ్ల బాలుడ్ని కాల్చేసినా.. వైసీపీ ప్రభుత్వం నుంచి స్పందన లేదని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. మద్యపానం విషయంలో, మహిళల మిస్సింగ్ కేసుల్లోనూ స్పందన లేదన్నారు. వైసీపీ వ్యవస్థని చిన్నాభిన్నం చేస్తోందని వ్యాఖ్యానించారు. ఇది కేవలం జనసేన సమస్య మాత్రమే కాదని, అందరి సమస్య అని చెప్పారు. తాను గూండా వ్యవస్థకి ఎదురొడ్డి, ఇన్నేళ్ళు నిలబడ్డానన్నారు. యువజన, శ్రామిక, రైతుల పేరు పెట్టుకున్న పార్టీ.. వారిని మోసం చేసిందన్నారు. వారి కోసం ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. ఉన్నత విద్య చదివిన విద్యార్థులు.. చిన్న ఉద్యోగాల్లోనే ఉండిపోతున్నారన్నారు. యువతకు రెండున్నర లక్షల ఉద్యోగాలంటూ ఇచ్చిన హామీ ఏమైందని నిలదీశారు. విదేశీ విద్యా పథకాన్ని కూడా జగన్ తీసేశారన్నారు. సంపద ఒకరి దగ్గరే ఉంటే చాలా అనర్థమని.. వెనుకబడ్డ కులాల్లో ఎంతో ప్రతిభ ఉన్న యువకులు ఉన్నారని.. వారిని పైకి తీసుకురావాలని పవన్ అభీష్టించారు. సరైన పాలన లేకపోతే.. ఎంత ప్రతిభ ఉన్నా వృధా అవుతుందన్నారు. కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు తప్ప వారి అభివృద్ధి గురించి ఆలోచించడం లేదని తూర్పారపట్టారు. తాను ఊగిపోతూ మాట్లాడుతానని ముఖ్యమంత్రి అంటున్నారని.. జరిగిన అన్యాయం ఏంటో అమర్నాథ్ కుటుంబాన్ని అడిగి తెలుసుకుంటే, మీరూ ఊగిపోతూ మాట్లాడుతారని అన్నారు. క్లాస్ వార్ చేసే వారు పేరు చివర కులం పేరు పెట్టుకోరన్నారు. ముఖ్యమంత్రి తన పేరు చివర కులం పేరు తీయలేరన్నారు. 30లక్షల మంది భవన కార్మికుల పొట్ట కొట్టిన మీరు చేసేది క్లాస్ వార్ కాదని.. తన సొంత డబ్బు పేదలకు ఇస్తున్నది క్లాస్ వార్ అని అన్నారు. క్లాస్ వార్ అంటూ కార్మికుల పొట్ట కొట్టిన ముఖ్య మంత్రికి సిగ్గుండాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యపాన నిషేదమంటూ మద్యంపై లక్ష కోట్లు సంపాదించారని.. ఎన్నో జీవితాలు నాశనం చేశారని పవన్ కళ్యాణ్ షాకింగ్ ఆరోపణలు చేశారు. మద్యం డబ్బుతో పథకాలు ఇస్తూ.. ఆడవారి పుస్తెలు తెంచుతున్నారని వ్యాఖ్యానించారు. సంపూర్ణ మద్యపానం నిషేదం చాలా కష్టమన్న పవన్.. తాము అధికారంలోకి వస్తే పాత రెట్లకే మద్యం అమ్మకాలు చేపడతామన్నారు. మహిళలు వ్యతిరేకించిన చోట మద్యం అమ్మకాలు నిషేధిస్తామని మాటిచ్చారు. గంగవరం పోర్టు వల్ల చాలామంది ఉపాధి కోల్పోయారని.. వారి గురించి ఆలోచించని ముఖ్యమంత్రి క్లాస్ వార్ గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతు భరోసా కేంద్రాల్లో సరైన వసతులు ఉండవని.. అన్ని పదవులు ఒకే సామాజిక వర్గానికి కట్టబెట్టిన విధానాన్ని క్లాస్ వార్ అనాలా, క్యాస్ట్ వార్ అనాలా..? అని నిలదీశారు. కాలవల్లో పూడికలు తీయరు, లాకులు రిపేర్లు చేయలేరు, అయినా రైతు పేరు పార్టీలో పెట్టుకున్నారని.. రైతు పేరు పార్టీ పేరులో నుంచి తీసెయ్యమని పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. ఆక్వా రైతులను దోచుకునేందుకు కొత్త జే ట్యాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. అసలు భీమవరం ఎమ్మెల్యే ఎప్పుడైనా డంపింగ్ యార్డ్కి వెళ్లారా? అని నిలదీశారు. భీమవరం నుంచి ఎంతోమంది ప్రపంచ నలుమూలలకు వెళ్ళారని.. డంపింగ్ యార్డ్, 100 పడకల ఆసుపత్రి నిర్మించలేక పోయారని విమర్శించారు. ఉభయ గోదావరి జిల్లాలో సై అంటే సై అన్న పవన్.. నిండా మునిగిన తనకు చలేంటని తేల్చి చెప్పారు. క్లాస్ వార్ అని ఫ్లెక్సీ వేసిన వైసీపీ.. అలాంటి

ఫ్లెక్సీ జన సైనికులు వేస్తే, 12 మందిపై కేసులు పెట్టారన్నారు. ఎలాంటి పోరాటం చేసిన పోలీసు కేసులు పెడుతున్నారని.. కానీ, ఒక్క వైసీపీ కార్యకర్తపై కేసు లేదన్నారు.

సైలెన్సర్లు బిగించుకోకపోతే, మంత్రుల చిట్టా విప్పుతా: పవన్

పదే పదే నా వ్యక్తిగత విషయాలు మాట్లాడుతున్న వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలందరూ తమ నోటికి సైలెన్సర్ బిగించుకోవాలన్నారు. తాను ప్రభుత్వ పాలసీలపై మాట్లాడుతుంటే.. తనపై వ్యక్తిగతంగా చిల్లర మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్లో పెరిగిన సీఎం జగన్ వ్యక్తిగత జీవితం గురించి తనకు లోతైన విషయాలు తెలుసని.. తలచుకుంటే తాను కూడా సీఎంతో పాటు మంత్రుల చిట్టా విప్పగలనని హెచ్చరించారు. తాను చెప్పేది వింటే.. జగన్ చెవుల్లో రక్తం కారుతుందని వ్యాఖ్యానించారు. అయితే.. తనకు సంస్కారం ఉంది కాబట్టి, చిల్లర మాటలు మాట్లాడట్లేదన్నారు. జగన్ గుర్తు పెట్టుకో.. ఫ్యాక్షన్ బ్యాగ్రౌండ్ అని మిడిసిపడకని అన్నారు. తాను విప్లవ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. రాబోయే 25 ఏళ్ళు ఒక కూలీగా పని చేసేందుకు తాను వచ్చానని, వచ్చే ఎన్నికల్లో తనని మనస్ఫూర్తిగా గెలిపిస్తారని కోరుకుంటున్నానని పవన్ అన్నారు. సినిమా అభిమానుల్ని విడదీయడం తనకు ఇష్టం లేదని, అందరినీ ఆంధ్రప్రదేశ్ యువతగా మాత్రమేనని చూస్తానన్నారు. భీమవరంలో పోస్టర్ గొడవ జరిగితే తనకు చాలా బాధేసిందన్నారు. అప్పులు చేయడం వల్ల ఎక్కువ వడ్డీల రూపంలో పోతున్నాయన్నారు. భీమవరం 38వార్డులతో పాటు రాష్ట్రమంతా కమిటెడ్ నాయకత్వం రావాలన్నారు. ఒక పదేళ్లు అన్ని మర్చిపోయి అంతా ఏకమవుదామని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి రూ.25 లక్షల ఇన్సూరెన్స్ ఉండేలా పాలసీ ఉండాలన్నారు. జన సైనికులకే రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చేసినపుడు.. రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని కుటుంబాలకు ఎందుకు చేయలేవని ప్రశ్నించారు. తన స్వార్థం కోసం చూసుకునే మనిషిని కానన్నారు. ఏది ఏమైనా తాను పోరాటం ఆపనన్నారు. కులవైషమ్యాలు వదిలేయడం అలవాటు చేసుకుందామని పిలుపునిచ్చారు. తనకు ఢిల్లీ స్థాయి నాయకులతో పరిచయాలు ఉన్నాయని.. తాను ప్రధానిని కలిసినప్పుడు ముఖ్యమంత్రి గురించి అన్ని చెప్పాచ్చని పవన్ అన్నారు. జనసేన అధికారంలోకి వచ్చినప్పుడు.. అందరి బండారం బట్టబయలు చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. రైతు నాయకులపై కేసులు పెట్టారని, తుందుర్రు ఆక్వా పార్క్ కోసం పోరాటం చేసిన వారిపై ఇంకా కేసులు ఉన్నాయని, తాము వచ్చాక వాటిని తీసేస్తామని హామీ ఇచ్చారు. దళితులపై కేసులు పెడుతున్న పట్టించుకోవడం లేదన్నారు. అభివృద్ధి జరగాలన్నా, ఆరచకాలు ఆగాలన్నా వైసీపీ పోవాలని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.

సాహితీ ఫార్మా కంపెనీలో భారీ అగ్నిప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

ప్లాంట్ సాయంతో అక్కడి ఫైరింజన్లను కూడా తీసుకువచ్చి మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనతో కంపెనీలో కార్మికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. శుక్రవారం ఉదయం సాహితి ఫార్మాలో 120 మంది కార్మికులు విధులకు హాజరయ్యారని తెలుస్తోంది. వారిలో ఎంతమంది గాయపడ్డారో వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మంటల్లో సాహితీ ఫార్మా యూనిట్-1 మొత్తం పూర్తిగా కాలి బూడిదైంది. కాగా.. ఈ ఫ్యాక్టరీలో మొత్తం 35 మంది కార్మికులు పనిచేస్తున్నారని అధికారులు తెలిపారు. ప్రమాదం సంభవించిన సమయంలో.. చాలామంది వెంటనే పరుగులు తీశారు. అయితే.. ఏడుగురికి మాత్రం తీవ్ర గాయాలయ్యాయి. దీంతో.. వారిని వెంటనే దగ్గరలోనే కేజీహెచ్‌కి తరలించారు. కానీ.. వీరిలో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. చికిత్స పొందుతూ పైల సత్తిబాబు మరణించగా.. కేజీహెచ్‌కి తీసుకువస్తుండగానే, మార్గమధ్యలో తిరుపతి చనిపోయాడు. ఈ ఘటనతో సేఫ్టీ ఆడిట్ చర్చనీయాంశంగా మారింది. అచ్యుతాపురం పారిశ్రామిక ప్రాంతంలో 200కు పైగా పరిశ్రమలు ఉన్నాయి. ఎక్కువ శాతం ఫార్మా, కెమికల్ ఇండస్ట్రీస్ కావడంతో.. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వణికిపోతున్నారు. సాహితీ ఫార్మాలో నిర్వహించిన రెస్క్యూ ఆపరేషన్ ముగిసింది. 10 ఫైర్ ఇంజన్లు, స్కై లిఫ్టర్ల సహాయంతో.. ఐదు గంటలకు పైగా శ్రమించి, బలగాలు మంటల్ని అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో.. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆధ్వర్యంలో విచారణ ప్రారంభించారు. కెమికల్స్‌ను అన్లోడ్ చేస్తున్న సమయంలో.. రసాయనాలు ఒత్తిడికి గురయ్యాయని, ఈ క్రమంలోనే కంటైనర్కి నిప్పు అంటుకోవడంతో, నిమిషాల్లోనే మంటలు ఫ్యాక్టరీ మొత్తం వ్యాపించాయని తెలిసింది.

మృతులకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా : మంత్రి అమర్నాథ్

సాహితీ ఫార్మాలో జరిగిన అగ్ని ప్రమాదం ఘటనపై మంత్రి అమర్నాథ్ స్పందించారు. సాల్వెంట్ రికవరీ సమయంలో ఈ ప్రమాదం జరిగిందని ఆయన స్పష్టతనిచ్చారు. కేజీహెచ్‌లో క్షతగాత్రులకు వైద్యులు మెరుగైన చికిత్స అందిస్తున్నారని చెప్పిన మంత్రి అమర్నాథ్.. రాష్ట్ర ప్రభుత్వం తరపున చనిపోయిన ఇద్దరికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తామని హామీ ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించడానికి, ఎక్కడికైనా తీసుకువెళ్లాడనికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పరిశ్రమలో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసిందన్నారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేస్తామని తెలిపారు. తాను ప్రమాద స్థలానికి వెళ్లి, అధికారులతో రివ్యూ ఏర్పాటు చేస్తున్నానని అన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే.. వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకు ముందు.. మంత్రి అమర్నాథ్ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున చనిపో యిన ఇద్దరికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తామని హామీ ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించడానికి, ఎక్కడికైనా తీసుకు వెళ్లాడనికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

నిర్వాసితుల 'కడుపు మంట'

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. కొందరు నిర్వాసితులు పునరావాస కాలనీలకు వచ్చినప్పటికీ గతంలో నివాసం ఉన్న గ్రామ చిరునామాతో ఉంటున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టుకు కేటాయించిన ప్రతి పైసా ముందుగా నిర్వాసితులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టప్రకారం భూమికి భూమి, పరిహారం, నివాస ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించకపోతే తిరిగి తమ గ్రామాలకు వెళ్లిపోతామని నిర్వాసితులు చెప్పడం ప్రభుత్వాలకు చెంప పెట్టని అని అన్నారు. సమస్యలను వెల్లడిస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు రద్దు చేస్తామని నీచమైన బెదిరింపులు చేయడం తగదన్నారు. నేను కన్నాను.. విన్నాను' అంటూ జగన్ చెబుతున్నారని, అయితే పోలవరం నిర్వాసితుల సమస్యలపై కళ్లుండి చూడని కబోదిలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నిర్వాసితులకు పూర్తిస్థాయి పరిహారం ఇస్తారో.. గోదావరిలో ముంచుతారో తేల్చాలని అన్నారు. నిర్వాసితులు బాధపడుతున్నా పట్టించుకోరా అని అన్నారు. సామాన్యులు చెబితే వినపడదా.. కాంట్రాక్టర్ల మాటలే వింటారా అని మండిపడ్డారు. ఇచ్చిన మాట కోసం అడవులకు వెళ్లిన రాముడు పుట్టిన గడ్డపై ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని హితవు పలికారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో 26 జిల్లాల ప్రజలకు మేలు చేయడానికి లక్షా ఆరువేల మంది నిర్వాసిత కుటుంబాలు సర్వం కోల్పోయాయని తెలిపారు. గతేడాది గోదావరి వరదలకు 196 గ్రామాలు మునిగిపోతే కేవలం 36 గ్రామాలకు వరద ముంపు ఉందని కాకి లెక్కలు చెబుతున్న ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పాలన్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ అవసరమైతే ప్రాజెక్టు నిర్మాణం ఆపాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణ డిజైన్లను మారుస్తూ వేల కోట్లు ఖర్చు చూపుతున్న ప్రభుత్వాలకు సిగ్గులేదన్నారు. కాంటూరు, డ్యామ్ డిజైన్లు అన్నీ పనికిమాలిన చెత్తగా అభివర్ణించారు. ముంపునకు గురైన నిర్వాసితులకు రూ.పది వేలు పరిహారం చెల్లిస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మాట తప్పారని ఎద్దేవా చేశారు. భూమికి భూమి ఇవ్వాల్సిన ప్రభుత్వం వివాదాస్పద భూములను నిర్వాసి తులకు కట్టబెట్టి వారి జీవితాలతో ఆటలాడుతున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను దుయ్యబట్టారు. భూములకు రూ.5 లక్షల పరిహారం చెల్లిస్తామని మాట తప్పారన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం చేస్తున్న కుట్రను తిప్పి కొట్టాలని నిర్వాసితులకు సూచించారు. నిర్వాసిత కాలనీలో ఉపాధి లేక దిక్కుతోచని స్థితిలో కాలం గడుపుతున్నారని అన్నారు. మోడీ ఉపాధి చట్టాన్ని తీసివేస్తే ప్రజలు ఇంటికి పంపుతారని హెచ్చరించారు. రాజకీయాలకు అతీ తంగా నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన పోరుకేక మహాపాదయాత్రకు అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం తెలుపుతున్నాయన్నారు. అధికారం కోసమో.. రాజకీయ లబ్ధి కోసమో కాకుండా ప్రజల ప్రయోజనాల కోసం చేపడుతున్న సిపిఎం పాద యాత్రను ప్రజలే జయప్రదం చేస్తున్నారని అన్నారు. జులై 4న నిర్వా సితుల సమస్యలపై నిర్వాసితులంతా విజయవాడ తరలిరావాలని పిలుపునిచ్చారు. 95 శాతం హామీలు పూర్తి చేసినట్లు జగన్ చెబుతున్నారని, నిర్వాసితులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ పూర్తి చేయలేదని అన్నారు. ఈ ఆరు నెలల్లో హామీల అమలు పూర్తి చేయకపోతే జగన్ ఇంటిదారి పట్టాల్సిందే అన్నారు.

సోషల్ మీడియా కట్టడి అవసరం

(మొదటిపేజీ తరువాయి)

నాయకులు, వారి కుటుంబ సభ్యులకు చెందిన మహిళలపై అసభ్యకర మైన పదజాలంతో పాటు అశ్లీల చిత్రాలు, అక్రమ సంబంధాల వంటి కట్టు కథల పోస్టింగులు సోషల్ మీడియాలో ట్రోల్ అవ్వడం ఎంతో జుగుప్సాకరమైన విషయం అన్నారు. యు.కె.లో ఉంటున్నటువంటి ఒక మహిళ రాష్ట్రంలో అత్యున్నత స్థానంలో ఉన్నవారి కుటుంబ మహిళలపై సోషల్ మీడియాలో ఎంతో బాధాకర మైన పోస్టులు పెట్టడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. అయితే అటువంటి వారిని ప్రతిపక్షాల వారు సమర్థించడం అనేని ద్వంద నీతికి నిదర్శనమన్నారు. ఇటువంటి సందేశాలు ఇవ్వడం ద్వారా వారు సమాజానికి ఎటు వంటి సంకేతాలు ఇస్తున్నారు అనే విషయాన్ని ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చైర్

ఓటర్ల జాబితాను కరెక్ట్‌గా సిద్ధం చేయండి

- జాయింట్ కలెక్టర్ బాలాజీ, బిఎల్ఓలు భాధ్యతగా పని చేయాలి
- తిరుపతి ఓటర్ నమోదు అధికారి హరిత ఐఏఎస్

తిరుపతి, జూన్ 30, మనం న్యూస్: తిరుపతి నియోజకవర్గం బూత్ లెవల్ ఆఫిసర్స్ సమీక్ష సమావేశం తిరుపతి ఎస్వీ యూనివర్శిటి ఆడిటోరియంలో తిరుపతి అసెంబ్లీ ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ ఆధ్యర్యంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ భాలాజీ మాట్లాడుతూ కొత్త ఓటర్ల జాబితను కరెక్ట్ గా తీసుకురావలని, ఎలాంటి అభియోగాలకు తావివ్వరాదన్నారు. ఇప్పటికే వున్న ఓటర్ లిస్టులోని పేర్లను క్షుణ్ణంగా నేరుగా వెళ్లి పరిశీలించాలని, అదేవిధంగా కొత్త ఓటర్లని చేర్చడం, మృతి చెందిన వారిని ఓటర్ జాబితా నుండి తొలగించేలా పని చేయాలన్నారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా

ఫోటో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ జరుగుతున్నదని, జూలై 21 నుండి ఆగస్టు 21 వరకు ప్రతి ఒక్క బూత్ లెవల్ ఆఫిసర్స్ మీకు కేటాయించిన ప్రాంతంలోని ఇంటింటికి వెళ్లి ఓటర్ జాబితాను పరిశీలించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారిని కొత్త ఓటర్లగా నమోదు చేయించేందుకు ధరఖాస్తు చేయించాలని, చనిపోయిన వారిని తొలగించేటప్పుడు నియమ నిబంధనలు ప్రకారం నడుచుకోవాలన్నారు. ప్రతి

ఒక్క బూత్ లెవర్ ఆఫిసర్స్ బారంతో కాకుండ భాధ్యతతో పని చేయాలని కమిషనర్ హరిత ఐఏఎస్ స్పష్టం చేసారు. ఈ సమిక్షా సమావేశంలో అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, తిరుపతి నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, డిటి జీవన్, సూపర్ వైజర్లు, బి.ఎల్.ఓలు పాల్గొన్నారు.

శ్రీసిటీ పరిశ్రమల ప్రతినిధులతో ప్రభుత్వ ఐటిఐ పాలిటెక్నిక్ నోడల్ అధికారుల సమావేశం

- తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల మౌళిక సదుపాయాల ఆధునీకరణకు పరిశ్రమ భాగస్వామ్యంపై చర్చ

శ్రీసిటీ, జూన్ 30, మనం న్యూస్: శ్రీసిటీ పరిశ్రమల సీనియర్ హెచ్ఆర్ మేనేజర్లతో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని ప్రభుత్వ ఐటీఐ, పాలిటెక్నిక్‌ల నోడల్ అధికారుల చర్చా కార్యక్రమం శుక్రవారం శ్రీసిటీలో నిర్వహించారు. అధికారుల బృందంలో సత్యవేడు మరియు పిల్లారిపట్టు పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, తిరుపతి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్, తిరుపతి జిల్లా పరిశ్రమల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్, జిల్లా ఉపాధి శాఖ అధికారి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పాల్గొన్నారు. రెండు జిల్లాలలోని ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలలో మౌళిక సదుపాయాల ఆధునీకరణకు పరిశ్రమల చేయూత, విద్యార్థులకు సాంకేతిక సహకారం మొదలైన అంశాలపై చర్చించారు. శ్రీసిటీ మరియు పరిశ్రమల సానుకూల స్పందనను ప్రశంసించిన జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్యామ్ మోహన్, ఈ సమావేశం ఏర్పాటు ఉద్దేశాన్ని క్లుప్తంగా వివరించారు. చర్చల్లో చురుకుగా పాల్గొనాలని పరిశ్రమల ప్రతినిధులను కోరారు. జిల్లాలోని సాంకేతిక విద్యాసంస్థల్లో మౌళిక సదుపాయాల ఆధునీకరణ మరియు వివిధ కోర్సులకు సంబంధించి ఆధునిక లేబొరేటరీల (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) ఏర్పాటుకు సహకరించాలని వారికి విజ్ఞప్తి చేశారు.సత్యవేడు ప్రభుత్వ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఉషాదేవి, పిల్లారిపట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎస్.వి.కుమార్, తిరుపతి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ వి.శ్రీలక్ష్మి మాట్లాడుతూ తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని వివిధ పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐలలో అందుబాటులో ఉన్న కోర్సుల వివరాలను తెలియజేశారు. గతంలో పరిశ్రమ వర్గాల నుండి వచ్చిన సూచనల ఆధారం

గా, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి డిప్లొమా మరియు సర్టిఫికేట్ కోర్సుల పాఠ్యాంశాలను మార్పు చేశామని వారు వివరించారు. నాలెడ్జ్ పార్టనర్షిప్, ఇంటర్న్‌షిప్, ఉద్యోగ శిక్షణ, భోదన మెరుగుదల, అతిథి ఉపన్యాసాలు, పారిశ్రామిక సందర్శనలు మొదలైన వాటిలో పరిశ్రమల భాగస్వామ్యం కోసం సాంకేతిక విద్యాసంస్థలు ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికతను విద్యార్థులకు అందించడం కోసం వివిధ ట్రేడ్లలో పై కళాశాలలో ఆధునిక లేబొరేటరీ లను ఏర్పాటు చేయాలని పరిశ్రమలకు విజ్ఞప్తి చేశారు.అభ్యర్థులను అప్రెంటీస్షిప్కు ఎంపిక చేసుకోవడంలో ఎదురవుతున్న సమస్యలను పరిశ్రమల ప్రతినిధులు కొందరు నోడల్ అధికారుల దృష్టికి తెచ్చి తగు పరిష్కార చర్యలను సూచించారు. ఈ సమావేశ ఏర్పాటుకు చొరవ తీసుకున్నందుకు నోడల్ ఆఫీసర్ల బృందానికి శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. శ్రీసిటీ నుండి అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమల్లో అప్రెంటీస్ అభ్యర్థుల ఎంపిక కోసం శ్రీసిటీలో ప్రత్యేక మేళాలను నిర్వహించాలని శ్రీసిటీ హెచ్ఆర్డీ మేనేజర్ వి.శివకుమార్ సూచించారు.

అన్ని మండలాలలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు జరపాలి

- అన్ని సమావేశాల కన్నా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి : జెసి

తిరుపతిటౌన్, జూన్ 30, మనం న్యూస్: విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు అన్ని మండలాలలో, డివిజన్ కేంద్రాలలో తప్పనిసరి జరపాల్సి ఉంటుందని, ఈ కమిటీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు ఇది ఒక పనిగా భావించరాదని బాధ్యతగా చూడాల్సి ఉంటుందని జాయింట్ కలెక్టర్ డి. కె. బాలాజీ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జెసి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సమానత్వం కల్పించడానికి ఉద్దేశించిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్దేశించిన విధంగా తప్పనిసరి జరపాలని దీనివల్ల బడుగు బలహీన వర్గాలు సమస్యలను కమిటీ ముందు తెలుపుతారని వాటిని మనం బాధ్యతతో పరిశీలించి న్యాయం చేయాల్సి ఉంటుందని అన్నారు. సివిల్ రైట్స్ డే జరపడం వల్ల సకాలంలో బాధితులకు న్యాయం చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే గౌ.ముఖ్యమంత్రి సూచించిన మేరకు జిల్లాలోని రిజర్వుడ్ నియోజకవర్గాలలోని అన్ని మండల కేంద్రాల్లో కమ్యునిటీ భవనాల నిర్మాణానికి తహసిల్దార్లు, ఆర్డీవోలు ఒక్కొక్క చోట 20 సెంట్ల భూమి కేటాయింపు చేయాలని సూచించారు. గత ఏప్రిల్ మాసం 18న మొదటి సమావేశం జరిగిందని అందులో సభ్యులు సూచించిన 15 పిర్యాదులు / అంశాలకు చూపిన పరిష్కారాన్ని, చేపట్టిన చర్యలను కమిటీ కన్వీనర్ మరియు జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికార అధికారి చెన్నయ్య వివరించారు. జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకట్రావు జిల్లాలో నమోదైన 19 ఎస్సీ ఎస్టీ కేసుల వివరాలను వాటి ఎఫ్ఐ

ఆర్ మరియు పరిష్కారం చూపిన వాటిని కమిటీకి వివరించారు. జిల్లా రెవెన్యూ అధికారి కోదండ రామిరెడ్డి వివరిస్తూ అట్రాసిటీ బాధితులకు ఎఫ్ఐఆర్ కాపీలను జిల్లా ఎస్పీ నుండి అందిన వెంటనే పరిహారం అందించడానికి జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో తక్షణమే అందించడం జరుగుతుందని ప్రస్తుతం సి ఎఫ్ ఎం ఎస్ ద్వారా అందించాలని సూచించిన మేరకు బాధితులకు పరిహారం అందిస్తున్నామని విహరించా రుక మిటీ సభ్యులు చైర్మన్ కు వివరిస్తూ జిల్లాలో పలుచోట్ల అటవీ భూముల పరిష్కారం, పారిశ్రామిక రంగంలో బ్యాంకర్లు స్పందించడం లేదని, ప్రభుత్వ వసతి గృహాలలో ప్రత్యేక అధికారులను నియమించి మరిన్ని వసతులు కల్పించాలని కోరారు. జేసి వెంటనే స్పందిస్తూ రెవెన్యూ, అటవీ శాఖ సంయుక్తంగా తనిఖీ నిర్వహించన సమయంలో అటవీ భూములుగా నిర్ధారణ అయితే అటవీ చట్టం ప్రకారం రెవెన్యూ అధికారులకు ఎలాంటి హక్కులు ఉండవని, ప్రత్యమ్నాయం కల్పించడానికి చర్యలు చేపడతామని, ఎల్ డి ఎం పారిశ్రామిక రుణాల మంజూరులో చొరవ చూపాలని, పాటశాలలు ప్రారంభమయిన నేపద్యంలో ప్రతి ప్రభుత్వ వసతి గృహాలకు ఒక ప్రత్యేక అధికారి నియామకంతో వసతుల అవసరాలను వార్డన్ తో కలసి తనిఖీ నిర్వహించి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మరియు డివిజన్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ అధికారులు అయిన తిరుపతి -కనక నర్సారెడ్డి, శ్రీకాళహస్తి -రామారావు, గూడూరు- కిరణ్ కుమార్, ఎస్ టి సెల్ డి ఎస్ పి రమణ కుమార్, డి. ఎస్.పి.లు చంద్రగిరి- యశ్వంత్, రేణిగుంట - భవ్యకిశోర్, కమిటీ సభ్యులు రాపూరి ప్రసాద్ బాబు, నన్నూరు వెంకటరమణయ్య, మావులపాటి మహేష్, శ్రీమతి సోమలమ్మ, పసలసురేష్, వేమూరు ముని చంద్రారెడ్డి, వెంకటాచలం ముదిరాజ్, రమణ, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వదంతులు నమ్మవద్దు.. యధావిధిగా వ్యాపారాలు

- కమిషనర్ డా. జె అరుణ

చిత్తూరు, జూన్ 30, మనం న్యూస్ : సీఎం పర్యటన సందర్భంగా నగరంలో సెలవు ప్రకటించారని, దుకాణాలు మూ సివేయాలని వస్తున్న వదంతులను నమ్మవద్దని నగర కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. సీఎం పర్యటన రోజు నగరంలో వ్యాపా ర కార్యకలాపాలు యధావిధిగా నిర్వహించుకోవచ్చు అని స్పష్టం చేశారు. శుక్రవారం నగరంలోని ఛాంబ ర్ ఆఫ్ కామర్స్ స భ్యులు, జనరల్ మర్చంట్ అసోసియేషన్, పొన్నియ మ్మ గుడి వీధి, చర్చి వీధి దుకాణదారులు, ఏఎస్ఎం కాంప్లెక్స్ దుకాణ దారులతో సమావేశం నిర్వహించారు. సోషల్ మీడియాలో వస్తున్న వద్దం తులు నమ్మవద్దని చెప్పారు. వ్యాపారాలు నిర్వహణకు ఎలాంటి సెలవు ప్రకటించలేదన్నారు. యధావిధిగా దుకాణాలు తెరుచుకోవచ్చని, వ్యాపా ర కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చన్నారు. సమావేశంలో సహాయ కమి షనర్ గోవర్ధన్, ఆర్వో వర్మ, ఆర్ఐలు, వ్యాపార సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సమాచార శాఖ మంత్రి

తిరుమల, జూన్ 30, మనం న్యూస్ : నేటి శుక్రవారం ఉదయం ప్రాతః కాల సమయంలో గౌ.రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ, సినిమాటోగ్రఫీ మరియు వెనుక బడిన తరగతుల శాఖా మంత్రి వర్యులు శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ తిరుమల శ్రీవారిని అభిషేక సేవ లో సేవించి దర్శించుకున్నారు.స్వామి వారి దర్శన అనంతరం ఆలయ వెలుపల మీడియా తో మంత్రి మాట్లాడు తూ ముందుగా ఓం నమో వెంకటేశాయ వెంకటాద్రి సమస్తానం బ్రహ్మాణ్డె నాస్తి కించనః వెంకటేశ సమోదేవో నభూతో నభవిష్యతి అని స్వామి వారిని స్మరిస్తూ ఈ రోజు పెరుమాల్ని స్వామివారిని దర్శించుకున్నానని తాను వేడుకున్నది కోరుకున్నది ఏమంటే అంటూ ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వం పాలనలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు సుస్థిర పాలన అందిస్తున్నారని అన్నారు. ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతున్న జగన్మోహన్ రెడ్డి పాలనపై కొంత మంది దురుద్దేశంతో బురద చల్లుతున్నారని, కానీ ముఖ్యమంత్రి సత్సంకల్పంతో స్వామి ఆశీస్సులతో పాలకుడైనటువంటి జగన్ మోహన్ రెడ్డి గారిని మరింతగా అనుగ్రహించమని, వారి మంచి ఆలోచనలు సిద్ధించాలని, అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద సంపూర్ణ అనుగ్రహాన్ని ప్రసాదించమని స్వామి వారిని వేడుకున్నానని తెలిపారు.అ నంతరం మంత్రి తిరుమల నుండి బయలుదేరి రేణిగుంట విమానాశ్ర యానికి చేరుకుని తిరుగు ప్రయాణమయ్యారు. మంత్రికి విమానా శ్రయం నందు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, వెనుక బడిన తరగతుల సంక్షేమ మరియు సాధికార ఇం ఛార్జి అధికారి భాస్కర్ రెడ్డి సాదర వీడ్కోలు పలికారు.

జిల్లాలో తోతాపురి మామిడి పంటకు గిట్టుబాటు ధర దిశగా ప్రభుత్వం

- జిల్లా యంత్రాంగం అడుగులు.. కేజీ రూ.12గా నిర్ణయం
- ఉత్తర్వులు విడుదల చేసిన జిల్లా కలెక్టర్
- ఉల్లంఘించిన వారి ఫ్యాక్టరీ లను సీజ్ చేస్తామని హెచ్చరిక

చిత్తూరు, జూన్ 30, మనం న్యూస్: జిల్లాలో మామిడి రైతులకు మేలు చేసే రీతిలో తోతాపురి మామిడి పంటకు గిట్టుబాటు ధర దిశగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోందని, ఒక కేజీ తోతాపురి మామిడి ధర రూ.12.00 గా నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో మామిడికి గిట్టుబాటు ధర పై సంబందిత అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ మామిడి సీజన్ లో జిల్లాలోని మామిడి ప్రాసెసింగ్ యూనిట్లకు ఇప్పటి వరకు మన జిల్లాతో పాటు సరిహద్దులోని రాష్ట్రాలు, జిల్లాల నుండి మామిడి పంటను దిగుమతి చేసుకోవడం జరిగేదని, వీటి ధర తక్కువగా, నాణ్యత కాస్త మెరుగ్గా ఉన్న కారణంగా గతంలో రెండు మార్లు తోతాపురి మామిడి పంటకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధరలు స్థిరంగా కొనసాగించడం వీలుపడలేదని తెలిపారు. ప్రస్తుతం మన జిల్లా సరిహద్దులో ఉన్న ప్రాంతాలలో మామిడి పంట కోత పూర్తి అయినదని, మన జిల్లాలో పంట దిగుబడి పూర్తి నాణ్యతతో ఉన్నందున, మామిడి రైతులు, ఫ్యాక్టరీ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి ట్రాన్స్ పోర్టేషన్ చార్జీలు కాక, కేవలం ఒక కేజీ తోతాపురి మామిడి గిట్టుబాటి ధర రూ.12.00గా ప్రభుత్వ, జిల్లా యంత్రాంగం నిర్ణయించడం జరిగిందన్నారు. ఆ మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను విడుదల చేసారు. ఉత్తర్వులు విడుదల అయిన మరుసటి దినం నుండి ఈ ధరలు అమలులో ఉంటాయని, క్షేత్ర స్థాయిలో అధికారులను నియమించి ధరల అమలును పరిశీలించడం జరుగుతుందని, ఉల్లంఘించిన వారి ఫ్యాక్టరీ,మండీలను,ర్యాంప్ లను సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావే శంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారిమధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

కళ్యాణ్ ఫౌండేషన్ తరపున కేజీబివి పాఠశాలలో ప్రతిభ పరీక్ష



కుప్పం, జూన్ 30, మనం న్యూస్ : కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వ ర్యంలో గుడుపల్లి మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ప్రతిభా పరీక్షాని ర్వహించారు. ఈ పరీ క్షను 8,9,10 మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు తమ లోని ప్రతిభను గుర్తించడానికి ఈ పరీక్షలు నిర్వహి స్తున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 35 మంది విద్యార్థులకు అట్టలు, నోట్ బుక్స్ మరియు పెన్నులను చైర్మన్ డా.ఎం.పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మ ణ్యం,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కుప్పం, జూన్ 30, మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీకి సంబంధించి మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ అధ్యక్షతన మరియు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డెప్ప హాజరయ్యారు, అదేవిధంగా సమావేశానికి అతిథులుగా రెస్కో చైర్మన్ జి. ఎస్.సెందిల్ ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్ హాజరయ్యారు,కార్యక్రమంలో ప్రధానంగా మున్సిపాలిటీ డ్రైనే జ్,మరియు వాటర్, ఎంక్రోచ్మెంట్,మరియు విద్యుత్ స్తంభాలు, శానిటేషన్ గురించి ప్రధానంగా చర్చించడం జరిగింది. అదేవిధంగా మున్సిపల్ అభివృద్ధి కోసం 66 కోట్లలో భాగంగా జరిగిన పనులకు కూడా వార్డుల్లో జరిగిన పనులకు కూడా కొంత అమౌంట్ రిలీజ్ అయి కాంట్రాక్ట్ అకౌంట్లో పడింది, అదేవిధంగా మిగతా అన్ని వార్డులలో పనులు కొనసాగుతున్నాయి. ఫస్ట్ వైస్ చైర్మన్ మునస్వామి, రెండవ వైస్ చైర్మన్ ఆఫీజ్ మరియు మున్సిపల్ వార్డు కౌన్సిల ర్లు, అడ్వైజరీ కమిటీ మెంబర్లు ,మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి సన్నిధిలో అచ్చెం నాయుడు

కాణిపాకం, జూన్ 30, మనం న్యూస్: శ్రీ స్వామి వారిని దర్శించుకున్న శ్రీకాకుళం జిల్లా టెక్కలి శాసన సభ్యులు కింజరపు అచ్చం నాయుడు, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అంద జేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, దేవ స్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, స్థానిక నాయకులు ఉన్నారు.

డెమొక్రటిక్ డిక్టేటర్‌గా మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష

మదనపల్లి, జూన్ 30, మనం న్యూస్: మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష డెమొక్రటిక్ డిక్టేటర్‌గా వ్యవహరిస్తూ రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతున్నాడని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి వెంకటేష్ ఆరోపించారు .శుక్ర వారం పట్టణంలోని నిమ్మనపల్లి క్రాస్ లోని తన కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ చీకిల బైలు సచివాలయం ప్రారంభోత్సవంలో శిలాఫలకంపై స్థానిక సర్పంచ్ పేరు ఏర్పాటు చేయకపోవడం ఇందుకు నిదర్శనం అన్నారు.అధికార వైయస్సార్ పార్టీకి చెందిన ఆరవ వార్డు కౌన్సిలర్ ప్రసాద్ బాబు ఎమ్మెల్యే నవాజ్ భాష కులం పేరుతో దూషించాడని ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు . రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పాలనను మదనపల్లిలో ఎమ్మెల్యే నవాజ్ భాష ఆచరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే వీటిపై వెంటనే స్పందించి అనుమా నాలు నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.చీకిల బైలు సర్పంచ్ పేరు ఏర్పాటు చేసేంతవరకు నిర్విరామంగా అలుపెరగని పోరాటం చేస్తామని, వీలైతే నిరాహార దీక్ష చేస్తా మని హెచ్చరించారు. అలాగ చిత్తూరు పాల డైరీ వ్యవస్థాపకులు యన్, పి వీరరాఘవుల నాయుడు శిలా విగ్రహం తొలగించడానికి తీవ్రంగా ఆయన ఖండించారు.

జాతీయ స్థాయి రెఫరల్ ఆసుపత్రిగా బర్డ్

- ప్రపంచస్థాయి వసతులతో పేదలకు ఉచిత సేవలు
- ఇలాంటి సమ్మిట్లతో నూతన వైద్యులకు ఎంతో ఉపయోగం
- ఆపరేటివ్ ఆర్థో ప్లాస్టీ జాతీయ సమ్మిట్ ప్రారంభసభలో టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి

తిరుపతి(టీటీడీ), జూన్ 30, మనం న్యూస్ : ప్రపంచ స్థాయి వసతులతో అభివృద్ధి చేసిన బర్డ్ ఆసుపత్రి దేశంలోని అనేక క్లిష్టమైన సర్జరీలకు రెఫరల్ ఆసుపత్రిగా తయారైందని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి చెప్పారు. గ్రాండ్ రిడ్జ్ హోటల్‌లో శుక్రవారం ఆయన బర్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ స్థాయి ఆర్థో ప్లాస్టీ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, దేశంలో ఇలాంటి సమ్మిట్ లు అరుదుగా జరుగుతాయని, అందులో కూడా 10 నుండి 12 దాకా మాత్రమే లైవ్ సర్జరీలు చేస్తారని చెప్పారు. బర్డ్ ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహిస్తున్న సమ్మిట్ లోనే 22 లైవ్ సర్జరీలు నిర్వహించడం గర్వకారణమని శ్రీ ధర్మారెడ్డి చెప్పారు. దేశంలో పేరొందిన టాప్ 20 ఆర్థో సర్జన్లు ఇక్కడికి వచ్చి సర్జరీలు చేస్తున్నారని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది సర్జన్లు పాల్గొనడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి సమ్మిట్ లు సర్జరీల్లో నైపుణ్యాన్ని పెంచుకోవడానికి, కొత్త విషయాలు తెలుసుకోవడానికి ఉపయోగ పడతాయని ఆయన తెలిపారు. బర్డ్‌లో క్లిష్టమైన, అరుదైన ఆపరేషన్లే కాకుండా సెరిబ్రల్ పాల్సీ తో పాటు ఇతర క్లిష్టమైన ఆపరేషన్లు కూడా పేదలకు ఉచితంగా చేస్తున్నామని చెప్పారు. దేశం లోని వివిధ ప్రాంతాల నుండి అనేక మంది వైద్య నిపుణులు బర్డ్ కు వచ్చి పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నారని ఆయన వివరించారు. సమ్మిట్ లో పాల్గొన్న సర్జన్లు కూడా బర్డ్ లో పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేయడానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఇలా ఉచిత సేవ చేయడానికి ముందుకొచ్చే డాక్టర్లకు వసతి,రవాణా, భోజనం, తిరుమల స్వామివారి దర్శనం ఉచితంగా కల్పిస్తామని ఈవో చెప్పారు. సమ్మిట్‌ను చక్కగా నిర్వహిస్తున్న బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్ప రెడ్డి,డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణు గోపాల్, డాక్టర్ దీపక్ బృందాన్ని ఈవో ప్రత్యేకంగా అభినందిం చారు. హిప్ రీప్లేస్ మెంట్ నిపుణులు, హైదరాబాద్ మెడికవర్ ఆసుపత్రి హెచ్ ఓడి డాక్టర్ కృష్ణ కిరణ్ మాట్లాడుతూ, ప్రపంచ పటంలో బర్డ్ ఆసుపత్రి చోటు సంపాదించే రోజు రాబోతోందని చెప్పారు. కొత్త సర్జన్లు ఇక్కడి కొచ్చి నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు. స్విట్జర్లాండ్ దేశానికి చెందిన ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ మార్టిన్ జిమ్మర్ మాన్ హిప్ రీప్లేస్ మెంట్ సర్జరీలో నూతన పరిజ్ఞానం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమ్మిట్ కొత్త సర్జన్లకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి డాక్టర్ రాజేష్ మల్హోత్రా మాట్లాడుతూ కీళ్ల మార్పిడి, మోకాలి మార్పిడికి సంబంధించి దేశవ్యాప్తంగా నిపుణులుగా ఉన్న వైద్యులను ఒకే వేదిక పైకి తీసుకొచ్చి పేదరోగులకు క్లిష్టతరమైన శస్త్రచికిత్సలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇంతటి బృహత్తర బాధ్యతను తీసుకున్న బర్డ్ ఆసుపత్రి దేశంలోనే ప్రముఖ ఆసుపత్రిగా అభివృద్ధి చెందుతుందన్నారు. నిపుణులైన సీనియర్ సర్జన్లు శస్త్రచికిత్సలు చేస్తూ యువ వైద్యులకు సందేహాలను నివృత్తి చేయడం సంతోషకరమన్నారు. ఇలాంటి అవకాశం చాలా అరుదుగా లభిస్తుందన్నారు. ఈ సదస్సులో పాల్గొనే అవకాశం కల్పించినందుకు బర్డ్ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా మొదటి రోజు స్విట్జర్లాండ్ లోని సిరమ్ టెక్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ మార్టిన్ జిమ్మర్ మ్యాన్, కోల్ కతా అపోలోకు చెందిన డాక్టర్ బి.డి ముఖర్జీ, సికింద్రాబాద్ లోని కిమ్స్ వైద్యులు డాక్టర్ ఉదయ్ కృష్ణ, బెంగళూరులోని ఎస్టర్ వైద్యులు డాక్టర్ జెవి.శ్రీనివాస్, కోయంబత్తూర్ లోని గంగ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్, హైదరాబాదులోని కేర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, న్యూఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ రాజేష్ మల్హోత్రా సదస్సులో ఉపన్యసించారు. జేఈవో శ్రీమతి సదా భార్గవి, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శ్రీ శేష శైలేంద్ర, బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్పరెడ్డి, మెరిల్ సంస్థ ప్రతినిధి డాక్టర్ వివేక్, తిరుపతి ఆర్థో పెడిక్ సొసైటి అధ్యక్ష్యులు డాక్టర్ పూర్ణ చంద్రరావు, సహ అధ్యక్ష్యులు డాక్టర్ విష్ణుకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బర్డ్ ఆసుపత్రి లోని అధునాతన ఆపరేషన్ థియేటర్ల నుండి వైద్య నిపుణులు నిర్వహించిన క్లిష్టమైన సర్జరీలను సర్జన్లు లైవ్ ద్వారా వీక్షించారు.

నెల నెలా కరెంట్ షాకివ్వొద్దు

- విద్యుత్ కార్యాలయం వద్ద వామపక్షాల ధర్నా

శ్రీకాళహస్తి, జూన్ 30, మనం న్యూస్: సర్దుబాటు చార్జీల పేరిట జగన్ ప్రభుత్వం సామాన్యుడికి నెల నెలా కరెంట్ షాకివ్వడం మానుకోవాలని వామపక్ష పార్టీలు సూచించాయి. పెద్ద ఎత్తున పెంచిన విద్యుత్, ట్రూ అఫ్, సర్ చార్జీలను పూర్తిగా తగ్గించాలంటూ సిపిఐ, సీపీఎం నాయకులు స్థానిక శ్రీకాళహస్తి విద్యుత్ సబ్ డివిజనల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు అంగేరి పుల్లయ్య, జనమాల గురవయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతి పక్ష నేతగా పాదయాత్ర చేపట్టినప్పుడు గత టీడీపీ ప్రభుత్వంపై విద్యుత్ చార్జీల పెంపు అంశంలో బాదుడే బాదుడని విమర్శించాడని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలో ఏడు సార్లు విద్యుత్తు భారాలను ప్రజలపై వెయ్యడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు ఉచిత కరెంటు ఇస్తే, తండ్రి పేరు చెడగొట్టేలాగా జగన్ రైతులు ఇబ్బంది పెడుతున్నాడని విమర్శించారు. వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లను బిగిస్తూ రైతుల మెడకు ఉరి వేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటూ అదానికి ఆదాయం చేకూర్చే విధంగా స్మార్ట్ మీటర్లు తెచ్చి మరో ఏడు వేల కోట్ల రూపాయల భారాన్ని రాష్ట్ర ప్రజలపై వేయనున్నారంటూ విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేయాలని హెచ్చరించారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐదు కోట్ల ప్రజానీకంతో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఏడీఈ సతీష్ బాబుకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గోపి, మురళి, మస్తాన్, శివకుమార్, శ్రీనివాసులు, మునెమ్మ, సుబ్బరత్నమ్మ, గంధం మణి, పెనగడం గురవయ్య, వెంకటేష్, కుమార్, కుప్పమ్మ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే బస్సు ఢీకొని దివ్యాంగునికి తీవ్ర గాయాలు

- గుట్టుగా ప్రయివేట్ ఆస్పత్రికి తరలింపు

మదనపల్లి క్రైమ్, జూన్ 30, మనం న్యూస్: మదనపల్లి నుంచి బెంగళూరుకు నడుస్తున్న ఎమ్మెల్యే బస్సు ఢీకొని ఓ దివ్యాంగుని కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లిలో శుక్రవారం చోటు చేసుకున్న ఘటనపై బాధితుని కుటుంబీకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం చింతామణి తాలూకా ఎగువకోటలో కాపురం ఉంటున్న దాసప్ప నాయుడు (60) రెండు కళ్ళు గుడ్డివాడు. ఇతను కర్ణాటక నుంచి మదనపల్లి మార్గంలో తిరిగే ప్రైవేట్, ఆర్టిసి బస్సులలో ప్రయాణికుల చెంత బిక్షాటన చేస్తూ వచ్చే దాంతో భార్య పిల్లల్ని పోషించుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో భిక్షాటనలో భాగంగా శుక్రవారం మదనపల్లి మండలంలోని చీకల బైలులో దిగాడు. తిరిగి కర్ణాటకకు వెళ్లేందుకు చీకలబైలు వద్ద దివ్యాంగుడు దాసప్ప నాయుడు బస్సు ఎక్కే క్రమంలో ఎమ్మెల్యే బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్న బాధితున్ని స్థానికులు మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఎమ్మెల్యే వర్గీయులు బాధితున్ని గుట్టు చప్పుడు కాకుండా ప్రైవేట్ కారులో మరో ఆసు పత్రికి తరలించారు. ఘటనపై రూరల్ పోలీసులకు ఫిర్యాదు అందక పోవడంతో కేసు నమోదు చేయలేదని తెలిపారు.

స్విమ్స్ డైరెక్టర్‌గా సదా భార్గవి బాధ్యతల స్వీకరణ

తిరుపతి, జూన్ 30, మనం న్యూస్ : టీటీడీ జేఈవో సదా భార్గవి శుక్రవారం సాయంత్రం స్విమ్స్ ఫుల్ అడిషనల్ చార్జ్ డైరెక్టర్, వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించారు. స్విమ్స్ డైరెక్టర్‌గా పని చేస్తున్న డాక్టర్ వెంగమ్మ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. డైరెక్టర్, విసిగాకూడా కొనసాగుతున్న ఆమె స్థానంలో సదా భార్గవిని ఫుల్ అడిషనల్ చార్జ్ డైరెక్టర్, విసిగా నియమిస్తూ టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు శ్రీపద్మావతి విశ్రాంతి గృహంలో డాక్టర్ వెంగమ్మ నుండి సదా భార్గవి బాధ్యతలు స్వీకరించారు.

శ్రీనివాససేతు గెడ్డెర్ల నిర్మాణానికి ట్రైల్ రన్ ప్రారంభం

తిరుపతి కార్పొరేషన్, జూన్ 30, మనం న్యూస్ : తిరుపతి శ్రీనివాససేతు తుది దశ పనుల్లో భాగంగ రామానుజ సర్కిల్ నుండి ఆర్టిసి బస్ స్టాండ్ ను కలుపుతూ రైల్వే లైన్ పై రెండు మార్గాలను కలుపుతూ నిర్మిస్తున్న బ్రిడ్జ్ పనుల్లో భాగంగా ఐరన్ గెడ్డెర్లను అమర్చే ప్రకియలో భాగంగ శుక్రవారం ట్రైల్ రన్ పనులను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, రైల్వే అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సంధర్భంగా కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ బ్రిడ్జ్‌ను అనుసంధానం చేసే ప్రకియలో అతి భారీ ఆరు ఐరన్ గెడ్డెర్లను ఏర్పాటు చేయడంతో దాదాపు శ్రీనివాస సేతు నిర్మాణం పూర్తి కావోస్తుందని, రైల్వే వారు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 2 వరకు పనులు చేసుకునేందుకు అనుమతి ఇవ్వడంతో, ఆరు గెడ్డెర్లు అమర్చేందుకు ఎంత సమయం తీసుకుంటుంది అనే అంచనాకు అక్కడున్న ఐరన్ గెడ్డెర్‌ను కదిలించి ఓక అంచనాకు రావడం జరిగిందని, శనివారం నుండి పనులను వేగవంతం చేసి మరో పది రోజుల లోపు అన్ని పనులు అధికారులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, తిరుపతి రైల్వే స్టేషన్ అధికారులు కుప్పాల సత్యనారాయణ, కృష్ణ, సుబ్బారావు, ఆప్కాన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు జగనన్న సురక్షిత క్యాంపు ప్రారంభం

రామకుప్పం, జూన్ 30, మనం న్యూస్ : రామకుప్పం మండలంలో నేటి నుండి జగనన్నసూరిక్షిత క్యాంపు ప్రారంభమౌతుందని శుక్రవారం రామకుప్పం ఎం.పి.డి.ఓ రాధా కృష్ణ ప్రకటన ద్వారా తెలియజేశారు నేడు నుండి ఆగస్టు 1 వతేది వరకు జగనన్న సురక్షిత క్యాంపుని రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టత్మాకంగా తీసుకున్న నిర్ణయంతో ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలోని ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు డాక్యూమెంట్లు మంజూరు మరియు వివిధపథక మునకు సంబదిం చిన సమస్యలు పరిస్కారం చేయుటకు ఈ కార్యక్రమం చేపట్టబడిందన్నారు ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో ప్రత్యేకాదికార్లుగా ఎం.పి.డి.ఓ మరియు తహసీల్దార్ నియమించారన్నారు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గ్రామ వాలంటీర్లకు గృహసారుదులకు పంచాయితీ కార్యదర్శులకు రామకుప్పం మండల పరిషత్ కార్యాల్యంలో శిక్షణ కార్యక్రమం జరిగిందని ఎం.పి.డి.ఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు కావ లసిన ధ్రువప త్రాలను పొందుటకు జూలై 1వతేది రామ కుప్పం సచివాలయం- 1లో పొందవచ్చు 4 వతేది రామకుప్పం సచివాలయం -2లో పొందవచ్చు 5 తేదీ మానేంద్రం సచివాల యం లో,6 న బైపర్లపల్లిలో, 7 న బంధార్లపల్లి సచివాలయం -1 లో, 11 న బంధార్లపల్లి సచివాలయం -2లో, 12 న89 పెద్దురు సచివాలయంలో 13 న ఆణిగానూరులో 14న కెంచనబళ్ళ 15 న శింగసముద్రం 17 ముద్దనపల్లిలో 18న చెల్దిగానిపల్లిలో 19న గోరివిమాకులపల్లిలో 20 న కొంగనపల్లిలో 21 బళ్ళలో 22 విజాపురంలో 23 న పి. ఎం. కె తాండాలో 25న వీర్ణమలలో25 న నారాయణపురం తాండాలో 27 న నానియాలతాండాలో 28 న పాంద్యాలమడుగు సచివాలయంలో జరుగుతుంది ధ్రువపత్రాలు అవసరమైన వారు పై తేదీలలో ఆయా సచివాలయాల్లో పొందవ లేనని ఎంపిడిఓ తెలిపారు.

జూలై 20 లోపు బిఎల్ఓలకు శిక్షణ పూర్తి కావాలి

- ఇంటి నెంబర్లు లేని ఓటర్ల జాబితా పరిశీలించి సరి చేయాలి
- జిల్లా కలెక్టర్

తిరుపతి, జూన్ 30, మనం న్యూస్: ఎన్నికల కమిషన్ జారీ చేసిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2024 ఉత్తర్వులను అనుసరించి నవీకరణ చేపట్టాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ - 2024 పై ఈ ఆర్వో లతో , ఏఈఆర్వోలతో, ఎలక్షన్ డిటీ లతో జిల్లా కలెక్టర్, జెసి డి కె బాలాజీ కలసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచించిన మేరకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2024 పక్కాగా చేపట్టాల్సి ఉంటుందని అన్నారు. ఇప్పటికే బిఎల్ఓ ల నియామకం చేపట్టామని బదిలీలలో బి ఎల్ వోలు మారి ఉంటే వెంటనే వారి స్థానంలో మరొకరిని నియమించాలని తెలిపారు. నియామకం అనంతరం ప్రతి మండల కేంద్రంలోని బిఎల్ఓ లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే విధంగా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. ఎస్ ఎస్ ఆర్ మేరకు ప్రతి గడపకు వెళ్ళి జూలై 21 నుండి ఆగస్టు 21 వరకు బిఎల్వోలు ఓటర్ల జాబితా పరిశీలించి అప్డేట్ చేయాల్సి ఉంటుందని అన్నారు. బిఎల్ఓల పర్యటనలో తప్పనిసరి ఫామ్ 7 మరియు 8 వెంట తీసుకు వెళ్లాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితా మేరకు అవగాహన కలిగి ఉండి బిఎల్వోలు ముందస్తుగా పరిశీలించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రధానంగా ప్రతి ఓటరుకు సంబంధించిన ఇంటి నెంబరు పక్కాగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఒక ఇంటిలోని వారు ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే విధంగా జాబితాను సిద్ధం చేసుకోవా లని సూచించారు. ప్రతి ఇంటిలో పదిమంది ఓటర్ల పైన ఉంటే పూర్తిస్థా యిలో పరిశీలించాలని అన్నారు. జూలై 20 లోపు రాజకీయ పార్టీల తో ఎస్ ఎస్ ఆర్ పై మండల స్థాయి , నియోజకవర్గ స్థాయి సమావేశాలు పూర్తిచేసి బి ఎల్ ఏ లను నియమించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్ ఎస్ ఆర్ కు సంబంధించి ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ కు, పొలిటికల్ పార్టీలకు సమాచారం అందించాల్సి ఉంటుందని సూచించారు. బి ఎల్ వో ల పరిశీలన పూర్తయిన తర్వాత ఆగస్టు 22 నుండి సెప్టెంబర్ 29 వరకు జాబితా సవరణ, అవసరమైన చోట పోలింగ్ కేంద్రాల మార్పు వంటివి చూడాలని అన్నారు.. ముసాయిదా జాబితా అక్టోబర్ 17న ప్రచురించాలని ఆ పిదప నవంబర్ 30 వరకు మార్పులు చేర్పులు జరగాలని అన్నారు. పూర్తిస్థాయిలో సవరించిన ఓటర్ల జాబితాను 20 24 జనవరి 5 న ప్రచురించే విధంగా సిద్ధం చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమీక్షలో ఈఆర్వోలు గూడూరు -కిరణ్ కుమార్, వెంకటగిరి -కోదండరామిరెడ్డి, చంద్రగిరి- కనక నరసారెడ్డి, తిరుపతి - హరిత, శ్రీకాళహస్తి- రామారావు, సత్యవేడు శ్రీనివాసులు, ఏ ఈ ఆర్ వో లు , ఎన్నికల డిప్యూటీ తాసిల్దారులు పాల్గొన్నారు.

జిల్లా నందు రహదారి ప్రమాదాల నివారణకు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి

- కలెక్టర్

తిరుపతిటౌన్, జూన్ 30, మనం న్యూస్: జిల్లా రహదారి భద్రతా కమిటీ జూన్ మాసం సమావేశం జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు నేడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో బ్లాక్ స్పాట్స్, తిరుమల ఘాట్ రోడ్ ప్రమాదాల నివారణ , ఐ రాడ్, డ్రైవర్ విశ్రాంతి ప్రదేశాలు, ఆటోమేటెడ్ టెస్టింగ్ ట్రాక్ స్థలం, పొల్యూషన్ నివారణ చర్యలు, నగరంలోని ఫ్రీ లెఫ్ట్స్ , మొదలగు వాటిపైన కమిటీలో విపులంగా చర్చించారు. జిల్లా నందు రహదారి ప్రమాదాల నివారణకు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించిన నేపథ్యంలో వారి ఆదేశాల మేరకు తిరుచానూరు జంక్షన్, తనపల్లి జంక్షన్, రామచంద్రపురం జంక్షన్, రామానుజపల్లి జంక్షన్, వకుళామాత జంక్షన్, సి.మల్లవరం కూడళ్లలో ప్రమాదాల నివారణకు ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, ఇంజనీరింగ్, నేషనల్ హైవే వారు సంయుక్తంగా నేటి సాయంత్రం పరి శీలించారు. తూకివాకం ఆర్ ఓ బి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ సూపరింటెండెంట్ పోలీస్ కులశేఖర, టీటీడీ విజిలెన్స్ అధికారి మనోహర్, జిల్లా రవాణా శాఖ అధికారి సీతారామి రెడ్డి, మోటార్ వాహనాదికారి శ్రీనివాస రావు , డి.స్.పి లు యశ్వంత్, నరసప్ప , సుధాకర్ రెడ్డి . ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రహదారులు భవనాలు , కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ నరేంద్ర బాబు, 'సిఐలు సుబ్రహ్మణ్యం రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, రాజశేఖర్ , దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

షోడశదిన కిష్కింధాకాండ పారాయణదీక్ష ప్రారంభం

- తొలిరోజు 5 సర్గలు పారాయణం

తిరుమల, జూన్ 30, మనం న్యూస్: తిరుమల వసంత మండపంలో 16 రోజుల పాటు జరుగనున్న షోడశదిన కిష్కింధాకాండ పారాయణదీక్ష శుక్రవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. ఉదయం 8.30 నుండి 10 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఈ సందర్భంగా ధర్మగిరి వేద విజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్.అవధాని మాట్లాడుతూ మారుతస్య సమోవేగే గరుడస్య సమోజవే అనే శ్లోకంలో మొదటి అక్షరానికి సూచికగా మొదటి రోజు 1 నుండి 5 వరకు గల సర్గలను పండితులు పారాయణం చేస్తున్నట్లు చెప్పారు. సీతమ్మ జాడను వెతుక్కుంటూ సుగ్రీవుని వద్దకు రాముడు వెళ్లడం, ఆంజనేయుని పరిచయం, రాముడు, సుగ్రీవుడు మైత్రి కుదుర్చుకోవడం, వాలిని శిక్షిస్తానని శ్రీరాముడు ఆభయం ఇవ్వడం తదితర ఘట్టాలను ఈ సర్గల ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. వసంత మండపంలో 16 మంది నిష్ణాతులైన వేద పండితులు శ్లోకాలను పారాయణం చేశారు. అదేవిధం గా, ధర్మగిరి వేద విజ్ఞానపీఠంలో మరో 16 మంది వేదపండితులు హోమాలు, జపాలు, వేదపారాయణం నిర్వహించారు.

పంచాయతీ స్థలాన్ని కాపాడండి

- జడ్పిటిసి ఆధ్వర్యంలో తాండ గ్రామ ప్రజలు స్థానిక తహసిల్దార్‌కు వినతి పత్రం

గోరంట్ల, జూన్ 30, మనం న్యూస్ : మండల పరిధిలోని కరావులపల్లి పంచాయతీ కరావులపల్లి గ్రామంలో నివాస గహాల మధ్య చింత చెట్లు ఉన్నాయి ఆ చింత చెట్ల మధ్య స్థలంలో నిర్మాణాలు చేపట్టడానికి ప్రభుత్వ ఉద్యోగి అయిన పంచాయతీ సర్పంచ్ భర్త,గ్రా మస్తులకు తెలియకుండా గత పది రోజుల క్రితం మండల తాసిల్దారు,సచివాలయం వీఆర్వో మరియు సచివాలయం సర్వేయర్ తో కలసి చింత చెట్ల మధ్య ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలంలో కొలతలు వేసి వెళ్ళారని ఈ విషయంపై జడ్పిటిసి పాలే జయరాం నాయక్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి స్థానిక మండల తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సంయుక్తంగా మాట్లాడుతూ మా తాండా గ్రామంలో 1986వ సంవత్సరంలో ఇంటి స్థలాల కోసం గ్రామానికి సంబంధించిన నివాసులు దగ్గర నుండి ప్రభుత్వం వారు భూమిని కొనుగోలు చేశారని, భూ యజమానులకు నష్టపరిహారం కూడా ఇవ్వ డం జరిగిందని, ఈ స్థలంలో ఇండ్లు లేని నిరుపేదలకు మూడు సెంట్లు స్థలం ప్రకారం ఇంచు స్థలాలు మంజూరు చేయడం జరిగిందని. ఆ స్థలాలలో ఇండ్లు కట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారని, ఆ స్థలంలోని అదే గ్రామానికి చెందిన వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగిగా రిటైర్డ్ అయి హైదరాబాదులో నివాసముంటున్న జగదీష్ నాయక్ తల్లి ముద్దీబాయి పేరు మీద కూడా మూడు సెంట స్థలం మంజూరు అయింది.. అయితే ముదీ ్దబాయి ఆ స్థలాన్ని అమ్ముకోవడం జరిగిందని, అమరావతిలో రాష్ట్ర సచివాలయంలో మార్కెట్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం చేయుచున్న లక్ష్మీబాయి మరియు ఈమె భర్త జగదీష్ నాయక్ తాండ మా తాండ్ర గ్రామ ప్రజలకు తెలియకుండా పంచాయతీకి సంబంధించిన చింత చెట్ల మధ్యలో ఉన్న ఖాళీ స్థలానికి సుమారు సంవత్సరం క్రిందటే స్థానిక తాసిల్దార్ మరియు మండల పల్లి వీఆర్వో సునీల్ నాయక్ తో కలిసి అక్రమంగా డి పట్టా మంజూరు చేయించుకున్నారని, ఆ స్థలంలో దాదాపు 40 సంవత్సరాల వయసు గల చింత చెట్లు ఉన్నాయని, ఆ చింత చెట్లు నుండి పంచాయతీకి ఆదాయ వనరులు వస్తున్నాయని, ఉమ్మడి మండలపల్లి గ్రామపంచాయతీగా ఉన్న సందర్భంలో కూడా దాదాపు 6మంది సర్పంచులు వచ్చినప్పటికీ ఆ చింత చెట్లు గురించి ఎవరూ, ఎలాంటి అభ్యంతరాలు తెలియజేయలేదని, జగదీష్ నాయక్ పట్టా చేయించుకున్న విషయం తెలియగానే గ్రామస్తులందరూ ఈ విషయంపై గత మే నెల 25వ తేదీన శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్కు అర్జీ ఇచ్చామని, అర్జీ పరిశీలించిన కలెక్టర్ జిల్లా అటవీ శాఖ అధికారికి పంపడంతో సదరు డి ఎఫ్ ఆర్ ఓ సదరు డిపార్ట్మెంట్ క్రిందస్థాయి అధికారులను కరావులపల్లి తండాలో ఉన్న చింతచెట్టును విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేశారని, ఈ విషయంపై బీట్ ఆఫీసర్ అయిన చంద్రనాయక్ మరియు అటవీ శాఖ సిబ్బంది తాండ గ్రామానికి వచ్చి చింత చెట్లు ఫొటోస్ తీసుకొని, ఈ చింత చెట్లను ఎవరు తొలగించకూడదని, ఆ స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని, అర్జీలో గ్రామస్తులందరితోను మరియు గ్రామ సర్పంచ్ వి. రమాదేవి భాయ్ తో పాటు సంతకాలు చేయించుకున్నారని, కానీ గత పది రోజుల క్రితం స్థానిక రెవిన్యూ అధి కారులతో కలసి సర్పంచ్ భర్త ప్రభుత్వ ఉద్యోగి అయిన రంగా నాయక్ గ్రామస్తులకు తెలియకుండా ఆ చింత చెట్ల మధ్యన ఉన్న ఖాళీ స్థలంలో నిర్మాణాలు చేపట్టడానికి కొలతలు వేసి వెళ్లారని, ప్రభుత్వ ఉద్యోగి అయిన సర్పంచ్ భర్త ఉద్యోగం చేసుకోకుండా తండాలో ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, గ్రామంలో లేనిపోని రాజకీయాలు చేస్తూ కలహాలు, కొట్లాటలు సష్టిస్తూ తాండ గ్రామానికి తీరిన అన్యాయం చేస్తున్నాడని, అప్పట్లో కలెక్టర్ ఇచ్చిన అర్జీ విషయంలో, ఫారెస్ట్ అధికారులకు ఇచ్చిన విషయంలో తమరు ఎలాంటి విచారణ జరిపారని, వాటి వివరాలు మాకు తెలియపరచాలని కోరుతున్నామని, తమరు కూడా ఈ విషయాలన్నీ పక్కకు పెట్టి సర్పంచ్ భర్త మాటలు విని రాజకీయంగా మీరు కూడా తాండపై కక్ష సాధింపు చర్యలకు గురి చేస్తున్నారని,ఈ విషయంపై అధికారులు తగిన విచారణ జరిపి ఆ స్థలంలో ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలను నిలుపుదల చేసి పంచాయతీ స్థలాన్ని కాపాడవలసిందని, మాకు న్యాయం జరగని ఎడల మేము న్యాయస్థానైనా ఆశ్రయించవలసి వస్తుందని తండా గ్రామ ప్రజలు స్థాని క తహసిల్దార్ కు తెలిపామని వారు తెలియజేశారు.

థ్యాంక్యూ జగన్ మామయ్య

హిందూపురం, జూన్ 30, మనం న్యూస్ : హిందూపురం మండలం చౌళూరు గ్రామ పంచాయతీ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు విశ్వనాథ్ రెడ్డి, ఆనంద్, రామాంజినేయులు, బాలమధుసూదన్ రెడ్డి ఇతర ప్రాంతాలకి బదిలీ అయిన సందర్భంగా విద్యార్థులు,పాఠశాల ఉద్యోగుల బందం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ముఖ్యఅతిథి గా చౌళూరు మధుమతి రెడ్డి పాల్గొన్నారు, అదేవిదంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. చదువుకు ప్రాధాన్యత ఇస్తూ నేరుగా విద్యార్థుల తల్లులు బ్యాంక్ కథలలో అమ్మబడి నీ జమ చేస్తున్నారు. విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం పరిస్థితి జగన్ మామ థాంక్యూ అంటూ తెలిపారు. ప్రధానోపాధ్యాయులు నరసింహామూర్తి, అనంతరం మధుమతి రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులకి విద్యను బోదించి వారి భవిష్యత్కి ఉన్నత బాట వేస్తున్న ఉపాధ్యాయులకి ధన్యవాదములు తెలిపారు. అనంతరం సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్ కోసం చేస్తున్న కషి మరియు ప్రవేశపెట్టిన పథకాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ, ఎంపీటీసీ కష్ణవేణి, సర్పంచ్ నంజప్ప, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నరసింహ స్వామి ఉట్ల పరస

హిందూపురం, జూన్ 30, మనం న్యూస్ : హిందూపురం సమీపంలో ఉన్న బాల రెడ్డి పల్లె గ్రామం సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో నిర్వహించిన ఏకాదశి పండుగ పర్వదిన వేడుకల్లో భాగంగా శుక్రవారం ఆశేష జన సందోహం నడుమ ఉట్ల పరస వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేద మంత్రాలతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మూల విరాట్ వారికి అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, బాలిరెడ్డిపల్లి, ముదిరెడ్డిపల్లి, సింగరెడ్డిపల్లి, శాసనకోట తదితర ప్రాంతాల ప్రజలు ఎంతో చారిత్రక చరిత్ర గల బాలిరెడ్డిపల్లి నరసింహస్వామి వారు కోరిన కోర్కెలు తీర్చే దైవంగా భావిస్తూ ప్రత్యేకంగా ఇలువేల్పుగా కొలుస్తారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తాదులు పాల్గొని స్వామివారికి పూజలు గావించి ఉట్ల పరస మెత్సవ వేడుకలు తిలకించి తమ భక్తిని చాటుకున్నారు, ఈ సందర్భంగా సాయంత్రం ఆలయం ముందు బాగన ఉన్న ఆవరణంలో ఉట్ల పరస వేడుకలు నిర్వహించారు, యువకులు ఆనందోత్సవాల నడుమ ఉట్లమాను ఎక్కి పై భాగంలో ఉన్న టెంకాయలు కొట్టడానికి పోటీపడిన దశ్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి బురద మయంగాఉన్నాఉట్లమాను ఎక్కి పై భాగంలో ఉన్న టెంకాయ కొట్టిన వారికి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు విరిగా పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి సునీత



చెన్నేకొత్తపల్లి, జూన్ 30, మనం న్యూస్ : స్థానిక మండల కేంద్రంలో తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకుని ఎంతో వైభవోపేతంగా జరుగుతున్న శ్రీ అబిల లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవాలలో గురువారం మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతకు వేద పండితులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. పూజా కార్యక్రమంలో పాల్గొని వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి, రామ్మూర్తి నాయుడు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నిడగల్లు కొండ దేవాలయాలలో దొంగలు హల్‌చల్

- సిసి కెమెరాలు ధ్వంసం హుండి దోపిడీ
- అన్ని దేవాలయాల్లో ఒకేసారి దొంగలు బీభత్సం ఇదే తొలిసారి

మడకశిర, జూన్ 30, మనం న్యూస్ : అతి పురాతనమైన ఐతిహాసిక క్షేత్రంగా ప్రసిద్ధి గాంచిన నిడగల్లు కొండలో వెలసిన దేవాలయాలలో గురువారం రాత్రి దొంగలు హల్ చల్ చేస్తూ సిసి కెమెరాలను ధ్వంసం చేసి హుండీని దోపిడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు కర్నాటకలోని పావగడ తాలూకు నిడగల్లు కొండలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి,శ్రీ ఆరుడి మల్లేశ్వర స్వామి,వీరభద్రస్వామి,జైన దేవాలయాలలో దొంగలు పడి జైన దేవాలయంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ధ్వంసం చేయడంతో పాటు,శ్రీ వీరభద్రస్వామి దేవాలయంలో హుండీ పగులగొట్టి డబ్బులు దోచు కెళ్లారని వారు వివరించారు.శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలోని ప్రతి రూములకు సంబందించిన తాళలను పగులగొట్టారు.స్వామివారి గర్భగుడి తాళాలను పగుల గొట్టినప్పటికి లాకర్ తాళాలు తీసేందుకు ప్రయత్నాలు చేసినప్పటికి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలోని స్వామి వారి బంగారు నగలు వెండి ఆభరణాలను దొంగలు ఎత్తుకెళ్లేందుకు సాధ్యం కాకపోవడంతో ఆలయ అర్చకులు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.నిడగల్లు కొండలోని దేవాలయాలలో ఒకేసారి దొంగలు పడటం ఇదే తొలిసారని గ్రామస్తులు తెలిపారు.దింతో నిడగల్లు గ్రామ ప్రజలతో పాటు,చుట్టూప్రక్కల గ్రామాల ప్రజలు భయందోళనలో పడ్డారు.ఏదిఏ మైనను కోతకు గురైన దేవాలయంలోని సిసి కెమెరాలు మరమ్మత్తు చేయిస్తే దొంగలను గుర్తించేందుకు సాధ్యమవుతుందని స్థానికులు తెలిపారు.గురువారం రాత్రి నిడగల్లు కొండలోని దేవాలయాలలో దొంగలుపడి దేవాలయాలల తాళాలు పగులగొట్టి సిసి కెమెరాను ధ్వంసం చేసి వీరభద్రస్వామి దేవాలయంలోని హుండీని ఎత్తుకెళ్ళిన విషయాన్ని దేవాలయంలో పనిచేసేవారు గ్రామస్తులతో పాటు దేవాలయం ప్రధాన అర్చకులు హరీష్స్వామిలకు సమాచారం ఇవ్వడంతో తక్షణమే స్పందించిన గ్రామ ప్రజలు,ఆలయ అర్చకులు కొండలో ఉన్న దేవాలయలను చేరుకుని దొంగల బీభత్సంను పరిశీంచారు.ప్రదానంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి గర్భగుడి ద్వార%శీ% లాకర్లు తీసేందుకు రాకపోవడంతో స్వామి వారి బంగారు,వెండి నగలు భద్రంగా ఉండడంతో ఆలయ హర్చకులు,గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.నిడగల్లు కొండలోలి దేవాలయాలలో గురువారం రాత్రి దొంగలుపడి వారు చేసిన బీభత్సంపట్ల గ్రామస్తులు,ఆలయ అర్చకులు అరసికెర పోలీసులకు పిర్యాదు చేసారు.పక్కా సమాచారం పోలీసుల దర్యాప్తుల్లో తెలియాల్సి ఉంది.

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించండి

ఉరవకొండ, జూన్ 30, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం సీసీ రోడ్ల నిర్మాణానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు సూచిం చారు.పట్టణంలో రూ.25 లక్షల జెడ్పిటిసి నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఈ పనులను జడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్,మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, పెన్నెబిలం మాజీ చైర్మన్ అశోక్ కుమార్, నాయకులు అంగదాల అంజి,ఉలిగప్ప, వడ్డే ఆంజనేయులు తదితరులు పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో రోడ్డు నిర్మా ణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్ కు సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గ ఇంచార్జ్ విశ్వేశ్వరరెడ్డి సహకారంలో పట్టణంలో 7 కోట్ల రూపాయలతో అనేక సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. వాటితో పాటు 25 లక్షల జడ్పీ నిధులతో పోలీస్ స్టేషన్ పక్కన, స్టేట్ బ్యాంక్ వెనుక తదితర ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి సహకారంతో పట్టణాన్ని అభివద్ధి చేస్తామని తెలిపారు.

అనంత, సత్యసాయి జిల్లాలపై మంత్రి పెద్దిరెడ్డి ప్రత్యేక దష్టి

అనంతపురం, జూన్ 30, మనం న్యూస్ ప్రతినిధి : అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వై.సీ. పీ. రీజినల్ కో ఆర్డినేటర్‌గా ప్రత్యేక దష్టిని సారించారు. శుక్రవారం అయన తిరుపతిలో అనంతపురం, సత్యసాయి జిల్లాల ఎమ్మెల్యేలు, పార్టీ ఇంచార్జ్‌లతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పాల్గొన్నారు. తిరుపతిలోని పీఎల్ఆర్ కన్వెన్షన్ హాలులో అయన ఒక్కొక్క నియోజకవర్గం ఎమ్మెల్యే, అబ్జర్వర్‌తో విడివిడిగా చర్చించారు. ఎమ్మెల్యేలు, పార్టీ ఇంచార్జ్ లు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విదంగా అమలు జరుగుతున్నాయన్నది వారితో సమీక్షించారు.

చిన్నారిపై పిచ్చికుక్క దాడి..

మదనపల్లి క్రైమ్, జూన్ 30, మనం న్యూస్: చిన్నారిపై పిచ్చికుక్క దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డ సంఘటన గురువారం రాత్రి మదనపల్లి మండలంలో జరిగింది. బాధితురాలి తల్లిదండ్రుల కథనం మేరకు... మండలంలోని తట్టివారిపల్లిలో వుండే తమిళనాడుకు చెందిన అమృత రాజ్ కుమార్తె నిత్యశ్రీ (6) రాత్రి ఇంటి ముందు ఆడుకుం టోంది. అదే సమయంలో వీధిన వెళుతున్న ఓ పిచ్చి కుక్క చిన్నారిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. చిన్నారి కేకలు పెట్టడంతో గమనిం చిన తల్లిదండ్రులు వెంటనే బిడ్డను పిచ్చికుక్క భారి నుండి కాపాడి, చికిత్సల కోసం హుటా హుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు.

నేడు గార్లదిన్నెలో జగనన్న సురక్ష కార్యక్రమం

గార్లదిన్నె, జూన్ 30, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగన న్న సురక్ష కార్యక్రమం నేటి నుం చి మండలంలో నిర్వహిస్తున్న ట్లు తాసిల్దార్ ఉషారాణి ఎంపీడీవో తేజోష్ణ శుక్రవారం మనం న్యూస్ కు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపే దలకు అన్ని సంక్షేమ పథకాలు అందాలని ఉద్దేశంతో ఈనెల ఒక టి నుంచి 22వ తేదీ వరకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రభు త్వం నిరుపేదల సంక్షేమం కోసం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం పేదలకు అందాలని ఉద్దేశంతో అనేక సంక్షేమ కార్య క్రమాలకు ప్రభుత్వం స్వీకారం చుట్టిందని అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని నిరుపేదలు కోసం జగనన్న సురక్ష కార్య క్రమం ద్వారా సమస్యలు పురస్కరించుకోవచ్చని ఎంపీడీవో తేజోష్ణ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండలం లోని అన్ని ప్ర భుత్వ శాఖ అధికారులు. సచివాలయ సిబ్బంది. వాలంటీర్లు, గహ సార్తులు, సచివాలయం కన్వీనర్లు సకాలంలో హాజరు కావాలని కోరారు.

భవిష్యత్తు గ్యారంటీ సమీక్ష సమావేశం

పెనుకొండ, జూన్ 30, మనం న్యూస్ : భవిష్యత్తు గ్యారెంటీ సమీక్ష సమావేశం ను స్థానిక పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెనుకొండ నియోజకవర్గ పరిధిలో కొత్త ఓటర్లను గుర్తించి ఓటర్ నమోదు చేయించాలని, నియోజకవర్గంలో ఉన్న డూప్లికేట్ మరియు దొంగ ఓట్లను గుర్తించి వాటిని తొలగించేందుకు కషి చేయాలని నియోజకవర్గ తెదేపా నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు సిద్దయ్య, సిద్ధ లింగప్ప, లక్ష్మీరెడ్డి పట్టణ కన్వీనర్ రవిశంకర్ సత్య సాయి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చిన్న వెంకట రాముడు, కేశవయ్య,చంద్రశేఖర్, హుజూర్,ఈశ్వరయ్య, రఘువీరా చౌదరి,రామలింగ, జావీద్, బాబుల్ రెడ్డి, పోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం

పెనుకొండ, జూన్ 30, మనం న్యూస్ : వివిధ గ్రామాల నుండి వైద్య పరీక్షల కొరకు వచ్చే గర్భిణీ స్త్రీలకు సహాయకులకు వైద్య సిబ్బందికి సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం ఏర్పా టు చేశారు. నారాయణ సేవలో భాగంగా వందమందికి కేశ్రీ బాతు, వెజిటబుల్ పలావు, అన్నము, పప్పు, రసము పెరుగన్నం, వాటర్ పాకెట్లను ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమమునకు హాస్పిటల్లో ఎక్స్రే డిపార్ట్మెంట్లో పనిచేయు చున్న వెంకటేశులు, పద్మావతమ్మ వివాహ వార్షికోత్సవ సందర్భంగా సహకరించి సేవలో పాల్గొన్నారు. వీరికి వివాహ శుభాకాంక్షలు తో పాటు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా అనుగ్రహ ఆశీస్సులు నిండుగా కలిగి ఉండాలని కోరుకొనుచున్నాము.

ఆడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణకు

అనువైన క్రీడా మైదానాలను గుర్తించండి

- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు సిటీ, జూన్ 30, మనం న్యూస్ : ఆడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణకు అనువైన క్రీడా మైదానాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సజన సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆడుదాం ఆంధ్రా పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ధడ సంకల్పంతో ఆడుదాం ఆంధ్రా ద్వారా 2.99 లక్షల మ్యాచులు, 40 లక్షల మంది క్రీడాకారులతో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడలను గ్రామ/వార్డు సచివాలయం, మండలాలు, నియోజకవర్గాలు, జిల్లా, రాష్ట్ర స్థాయి ల్లో ఐదు విభాగాలుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడల నిర్వహణకు గాను 5 రకాల క్రీడలు ఎంపిక చేయడం జరిగిందని, ఈ ఐదు క్రీడలు క్రికెట్ (స్త్రీ, పురుషులు), వాలీ బాల్ (స్త్రీ, పురుషులు), కబడ్డీ (స్త్రీ, పురుషులు), కోకో (స్త్రీ, పురుషులు), బ్యాట్మింటన్ డబుల్స్ (స్త్రీ, పురుషులు) లను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఈ క్రీడలలో పాల్గొనాలనే యువత 17 సంవత్సరాలు పైబడి ఉండాలన్నారు. పట్టణాల్లో చదివే విద్యార్థులైన కూడా వచ్చి వారి సచివాలయ పరిధిలో నిర్వహించే క్రీడల్లో పాల్గొనవచ్చు అన్నారు. ఈ క్రీడల్లో నియోజికవర్గాల వారీగా గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.20 వేలు, రెండవ బహుమతి రూ.10వేలు, జిల్లా స్థాయిలో గెలు పొందిన వారికి రూ.లక్ష, రెండవ బహుమతి రూ.50వేలు, రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి రూ.5లక్షలు, రెండవ బహుమతి రూ.3 లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ క్రీడలను 46 రోజుల వరకు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు.అక్టోబర్ మాసంలో ఈ కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉందన్నారు. క్రీడల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా జూలై 15వ తేది నాటికి సచివాలయాల వారీగా ఉన్న వారిని మ్యాపింగ్ చేయడంతో పాటు జిల్లాలో ఉన్న కళాశాల, పాఠశాలల్లో మైదానాలు, ఖాళీ స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సెట్కూరు సీఈఓ పి.రమణ, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోతుల దాడిలో మహిళకు గాయాలు

మహానంది, జూన్ 30, మనం న్యూస్ : కోతుల దాడిలో మహిళలకు గాయాలైన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని కొత్త కొట్టాల వీధిలో వెంకట లక్ష్మమ్మ అనే మహిళ పై ఒక్కసారిగా కోతులు దాడిచేశాయి. ఈ దాడిలో ఆమెకి గాయాలయ్యాయి. వెంటనే అక్కడి స్థానికులు ఆ కోతులను చెదరగొట్టడంతో ఈ ప్రమాదం నుంచి ఆమె బయటపడింది. అదే సమయంలో అటుగా వెళ్లే ద్విచక్ర వాహన దారుడిని వెంబడించడంతో అతను అదుపుతప్పి కింద పడి గాయాలయ్యాయి.స్థానికులు మాట్లాడుతూ గ్రామంలో కోతుల సమస్య అధికంగా ఉందని, కోతుల బారిన పడి గాయాలైన సంఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు. కోతులు గుంపులుగా ఏర్పడి గ్రామ స్థులపై దాడి చేస్తున్నాయని చెబుతున్నారు. గ్రామ స్తులు, గహణిలు, వద్దులు, చిన్న పిల్లలు కోతుల కారణంగా తీవ్ర భయాందోళన చెందుతున్నారు.రోడ్లపై గుంపులు గుంపు లుగా తిరుగుతుండంతో నడవాలంటేనే భయంగా ఉందన్నారు. రోజంతా ఇళ్లలోనే తిష్టవేసి సరుకులు చిందర వందరగా పడేసి ఎత్తుకుపోతున్నాయని తెలిపారు. కోతులను బయటకు తరిమేందుకు ప్రయత్నిస్తే ఇంట్లో జనాలపై దాడి చేస్తున్నాయని తెలిపారు. కోతుల బెడద రోజు రోజుకూ తీవ్రంగా పెరగడంతో సమస్యలు ఎక్కువ అవుతున్నాయని, అదికారులు స్పందించి కోతుల సమస్యను విముక్తి కలిగించాలని కోరుతున్నారు.

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని సెక్యూరిటీ గార్డ్‌ల సమస్యలను పరిష్కరించాలి

- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

కర్నూలు సిటీ, జూన్ 30, మనం న్యూస్ : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప, నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ లు అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సెక్యూరిటీ గార్డ్స్ సి.ఎస్.ఓ ఉమాపతి నాయుడుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు ఏజెన్సీ కాంట్రాక్టర్లకు గత మూడు నెలలుగా జీతాలు చెల్లించలేదని అన్నారు. దీంతో సెక్యూరిటీ గార్డ్స్ వారి కుటుంబ పోషణకు మరియు వారి యొక్క పిల్లల చదువులకు ఇంటి అద్దెలకు అనేక ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే చిన్న చిన్న కారణాల చేత సెక్యూరిటీ గార్డ్స్ ఆలస్యంగా వస్తే విధుల్లోకి హాజరు కావద్దని చెబుతున్నారని అన్నారు. కావున యాజమాన్యాలు స్పందించి పెండింగ్లో ఉన్న మూడు నెలల జీతాలను చెల్లించాలని, పెండింగ్లో ఉన్న బకాయి పిఎఫ్ డబ్బులు కార్మికుల ఖాతాకు జమ చేయాలని, ప్రతినెలా ఐదవ తేదీ జీతాలు చెల్లించాలని, సెక్యూరిటీ గార్డ్స్ కు నైట్ డ్యూటీ లో రెస్ట్ అవర్స్ ఇవ్వాలని, అకారణంగా చిన్నచిన్న కారణాలతో సెక్యూరిటీ గార్ల యొక్క విధులకు ఆటంకం కలిగించరాదని, మహిళా సెక్యూరిటీ గార్లకు వెటర్నటీ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, ప్రణీత్, నాయకులు రాజు, చిన్నరాజు బాలన్న, నవీన్, భాస్కర్, రాజశేఖర్, రమణయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను పరిరక్షించాలి

- ఫీజుల దోపిడిని అరికట్టాలి
- పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్

కర్నూలు టౌన్, జూన్ 30, మనం న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని, ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలలో ఫీజుల దోపిడి అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్ యూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.భూషణం, కె.భాస్కర్ డిమాండ్ చేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్ యూ) రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం ఇబ్రహీం పట్నంలో గల పాఠశాల విద్యా కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా, అనం తరం పోలీసులు నాయకులు మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం కమిషనర్ ఆఫీస్ నుండి ధర్నా ప్రాంగణంకు సూపర్డెంట్, విచ్చేసి వినతిపత్రం తీసుకోవడం జరిగింది. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు భూషణం కె.భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం విద్యను కాసాయికరణ, ప్రైవేటీకరణ చేయడానికి నూతన విద్యా విధానం-2020 తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగేళ్ళు అయిన విద్యార్థులకు ఇచ్చిన హామీలు మాత్రం అమ్ములు కాలేదని, నూతన జాతీయ విద్యా విధానం -2020ని రాష్ట్రంలో అమలుచేస్తూ పాఠశాలలను ముక్కలు చేసింది. 3, 4, 5 తరగతుల విలీన ప్రక్రియ ద్వారా 84, 85, 117 లాంటి జి.వోలతో హైస్కూల్స్ లో విలీనం చేయడంతో 4,200 ప్రాథ మిక పాఠశాలలు మూసి వేశారని అన్నారు. రాష్ట్రంలో 50,677 టీచర్ పోస్టులు ఖాళీలున్నాయని గత నాలుగేళ్ళల్లో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని అన్నారు. నాడు-నేరు పేరుతో పాఠశాలల్లో జరుగుతున్న పనులలో అవినీతి, అక్రమాలు జరిగాయని విచారణ జరపాలని డిమాండ్ చేశారు. జగనన్న అమ్మఒడి పథకానికి షరతులు పెడుతూ వేల మంది విద్యార్థులను దూరం చేస్తున్నారు. ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. జగనన్న విద్యా కానుక కిట్లు జూన్ 12 నాటికే విద్యార్థులందరికీ అందిస్తామని ప్రభుత్వం ఘనంగా ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 39,95,992 బ్యాగులు కావలసి ఉండగా, ఇప్పటి వరకు 19,29,341 వచ్చాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80 లక్షల పాఠ్యపుస్తకాలు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పొరేటర్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఫీజుల రెగ్యులేటరీ కమిషన్ సూచించిన ఫీజులు కాకుండా విద్యార్థి తల్లిదండ్రుల నుండి ఫీజుల దోపిడీ చేస్తున్నారని అన్నారు. బైజుస్ ఒప్పందంని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శులు రాజేష్, కాకి నాని, పీడీఎస్ యూ రాష్ట్ర నాయకులు రాంబాబు, వీరేంద్ర ప్రసాద్, రమణ, రంగస్వామి, వినోద్, క్రాంతి, జానకి రామ్, సాయికిరణ్ జిల్లా అధ్యక్షు రాలు సింధు,నాయకులు పవన్, శంకర్, మరిస్వామి,నరేష్, వీరేష్, సునీల్, రాజేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

నందికొట్కూరు నియోజకవర్గంలో ఎంఆర్‌పిఎస్ బలోపేతానికి కృషి

- జులై 3న రాష్ట్ర నాయకులు నందికొట్కూరుకు రాక
- ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు పగడం రాఘవయ్య మాదిగ

నందికొట్కూరు, జూన్ 30, (మనం న్యూస్): నందికొట్కూరు నియోజకవర్గంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బలోపేతానికి కషి చేస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ నంద్యాల జిల్లా నాయకులు పగడం రాఘవయ్య మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని జైకిసాన్ పార్క్‌లో ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు రాఘవయ్య ఆధ్వర్యంలో విలేకరులతో మాటాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 3న షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్, వర్గీకరణ లక్ష్యంగా ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ జే ప్రకాష్ రాజ్ మాదిగ, ఆయన బందం వారు మన నందికొట్కూరుకు వస్తున్నారన్నారు. ఆయన ఆధ్వర్యంలో నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న మాదిగలకు దిశానిర్దేశం చేస్తారని భవిష్యత్ కార్యాచరణ కూడా ఉంటుందన్నారు. ఈ నెల 3 న ప్రతి ఒక్క మాదిగలు అందరూ ఐక్యతగా కలిసి రావాలని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు గిడ్డయ్య మాదిగ, సుధాకర్ మాదిగ, రత్నం మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి
- మధ్యాహ్న భోజన పథకాన్ని పునఃప్రారంభించాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్

కర్నూలు టౌన్, జూన్ 30, మనం న్యూస్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్ఓ కార్యాలయం ధర్నా నిర్వహించి, వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కరువై, విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. తాగునీరు లేక బాటిళ్లు, వాటర్ ప్యాకెట్లను తదితర వాటితో నీళ్ళను తెచ్చుకుంటున్నారని అన్నారు. బాత్రూమ్ లు లేక బయటకు వెళ్లే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయని, నాడు నేడు పథకంలో కేవలం కొన్ని మాత్రమే ఎంపిక చేశారని, ఎంపిక చేసిన వాటిలో కూడా అరకొరగా పూర్తి చేశారని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. లెక్చరర్లు లేక విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అంతే కాకుండా గత ప్రభుత్వ హయాంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థులకు భోజనం అందించే వారని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు కడుపులు మాడ్చుకోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని పునఃప్రారంభించాలని, లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాజు, నవదీప్, వినయ్, జయకష్ణ, గోవర్ధన్, వలి, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్‌కు జడ్ ప్లస్ భద్రత కేటాయించాలని డిమాండ్

- ఆజాద్‌పై కాల్పులు జరిపిన దుండగులను వెంటనే అరెస్టు చేసి, శిక్షించాలి
- ఆజాద్‌కు భద్రత కల్పించకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమం : భీమ్ ఆర్మీ రాష్ట్ర కన్వీనర్ యస్.విజయభాస్కర్

కర్నూలు టౌన్, జూన్ 30, మనం న్యూస్ : స్థానిక కలెక్టరేట్ ఎదుట భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ రాష్ట్ర కన్వీనర్ ఎస్.విజయ భాస్కర్ మాట్లా డుతూ మతోన్మాదంతో బుసలుకొడుతున్న దేశంలో రాజ్యాంగ హక్కులను పరిరక్షణకు, కుల అణిచివేతను వ్యతిరేఖిస్తూ భీమ్ ఆర్మీ చీఫ్ చంద్ర శేఖర్ ఆజాద్ అనతి కాలంలోనే దేశ వ్యాప్తంగా దళిత బహు జనులను సంఘటిత పరుస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతి రేఖ విధానాలను వ్యతిరేఖంగా ఉద్యమిస్తున్న తరుణంలో మను వాదంతో కొట్టుమిట్టాడుతున్న బిజెపి పార్టీ ఆజాద్ పోరాటాన్ని జీర్ణించుకోలేక అడ్డదారిలో అంతమొందించాలనే ఉద్దేశంతో కాల్పులకు తెగబడటం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ కు జడ్ ప్లస్ భద్రత కల్పించాలని,అలాగే కాల్పులకు పాల్పడిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో దేశ వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు ఎస్.దినకర్,యం ఎస్ ఎఫ్ రాజు, అమత్ కుమార్, విజయ్, రాముడు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి వైయస్సార్ బీమా

మంత్రాలయం, జూన్ 30, (మనం న్యూస్): అనారోగ్యంతో గురువారం మతి చెందిన సీపీఐ మండల కార్యదర్శి యల్లప్పకు వైయస్సార్ బీమా పథకం కింద రూ. లక్ష లు మంజూరు అయ్యాయని సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తెలిపారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు, శుక్రవారం తక్షణ ఆర్థిక సహాయం కింద రూ. 10వేల నగదును సర్పంచ్ భీమయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ అనిత మతుడు కుటుంబ సభ్యులకు అందజేశారు. మిగిలిన రూ. 90 వేలను నామినీ ఖాతాలో జమ చేస్తున్నట్లు వారు తెలిపారు.

విద్యుత్ చార్జీలను తగ్గించాలి

హోలగుంద, జూన్ 30, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల రాష్ట్ర సమితి సభ్యుడు రంగన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గహ మరియు వ్యవసాయ విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగన్న, కష్ణ, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించం

- మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

కర్నూలు టౌన్, జూన్ 30, మనం న్యూస్ : తమ కుటుంబం ఎప్పుడు ఫంక్షన్ను ప్రోత్సహించలేదని మాజీ ఎమ్మెల్యే ఆలూరు టిడిపి ఇన్చార్జి కోట్ల సుజాతమ్మ పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆమె మాట్లాడుతూ మంత్రి గుమ్మనూరు జయరాం చేసిన విమర్శలను తిప్పి కొట్టారు. బీసీల ఆదుకుంటామని చెబుతున్న మంత్రి,, బీసీ సమాజ్వర్గాలపైనే దాడులకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. బీసీలు అంటే మంత్రి దష్టిలో కేవలం ఆయన కుటుంబ సభ్యులేనా వారికే నా పదవులు అంటూ మాజీ ఎమ్మెల్యే ప్రశ్నించారు. టిడిపిలో అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ ఇతర సామాజిక వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆమె వివరించారు. ఇటీవల బీసీ సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ పై దాడి చేసేందుకు మంత్రి గుమ్మరు జయరాం అనుచరులు ప్రయత్నించారని, అంతేగాక బీసీల నిర్బంధాలకు కూడా పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కోట్ల సుజాతమ్మ హెచ్చరించారు. తమ కుటుంబం ఫ్యాషన్ ప్రోత్సహిం చదని వారే తమ దగ్గరకు వస్తున్నారని అన్నారు.

డిక్టేటర్‌గా మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష

- రాజంపేట పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్

మదనపల్లి ప్రతినిధి, జూన్ 30, మనం న్యూస్: మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష డెమొక్రటిక్ డిక్టేటర్‌గా వ్యవహరిస్తూ రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతున్నాడని రాజంపేట పార్ల మెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్ జే.వెంకటేష్ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని నిమ్మనపల్లి క్రాస్ లోని తన కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ చీకిలబైలు గ్రామ సచివాలయం ప్రారంభోత్సవంలో శిలాఫలకంపై స్థానిక సర్పంచ్ ప్రభాకర్ పేరు ఏర్పాటు చేయకపోవడం ఇందుకు నిదర్శనం అన్నారు. అధికార వైయస్సార్ పార్టీకి చెందిన ఆరవ వార్డు కౌన్సిలర్ ప్రసాద్ బాబు ఎమ్మెల్యే నవాజ్ భాష కులం పేరుతో దూషించాడని ఆరోపణలు చేసినా ఎమ్మెల్యే స్పందించక పోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పాలనను మదన పల్లిలో ఎమ్మెల్యే నవాజ్ భాష ఆచరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే వీటిపై వెంటనే స్పందించి అనుమానాలు నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చీకిలబైలు సర్పంచ్ పేరు శిలాఫలకంలో ఏర్పాటు చేసేంతవరకు నిర్విరామంగా అలుపెరగని పోరాటం చేస్తామని, వీలైతే నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. అలాగే చిత్తూరు పాల డైరీ వ్యవస్థాపకులు యన్, పి వీర రాఘవుల నాయుడు శిలా విగ్రహం తొలగించడానికి తీవ్రంగా ఆయన ఖండించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎస్పీడీసీఎల్ అధికారుల సేవలు అభినందనీయం

- ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ కే.సంతోష రావు వెల్లడి

తిరుపతి, జూన్ 30, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ జనరల్ మేనేజర్లుగా పదవీ విరమణ చేసిన జి. సత్యనారాయణ, యం.రవిల సేవలు అభినందనీయమని ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు పేర్కొన్నారు ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని అనెక్స్ బిల్డింగ్ సమా వేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి కే సంతోష రావు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్‌లో వివిధ హోదాల్లో వారు నియోగదారులకు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. పదవీ విరమణ అనేది వయసుకే కానీ మనసుకు కాదని, వారు కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షిం చారు. జిఎం హోదాలో పదవీ పదవీ విరమణ పొందిన జి. సత్య నారాయణ, యం. రవిలు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కాగా సంస్థ పరిధిలోని ఐదు సర్కిళ్ళలో శుక్రవారం పదవీ విరమణ పొందిన 64 మంది ఉద్యోగులకు సిఎండి సంతోష రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు వి ఎన్ బాబు, ఎన్ వి ఎస్ సుబ్బరాజు, చీఫ్ జనరల్ మేనేజర్లు డిఎస్ వరకుమార్, వై లక్ష్మీ నరసయ్య, కె ఆర్ ఎస్ ధర్మజ్ఞాని, కే.గురవయ్య, జాయింట్ సెక్రటరీ ఏ.రాధా జయశ్రీ,, జనరల్ మేనేజర్లు గోపాలకృష్ణ, వి ఆర్ కె రాజు, రామచంద్ర రావు, ఆదిశేషయ్య, పద్మ, శోభా వాలెంటీనా, రమణాదేవి, సురేంద్ర, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ యం. కృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణముఖి మహిళ పరస్పర సహకార సంఘం

- 2022--2023 వార్షిక బడ్జెట్
- స్వమాక్స్ సీఈవో సంగీతం విశ్వనాథం

చంద్రగిరి, జూన్ 30, మనం న్యూస్ : చంద్రగిరిలో స్వర్ణముఖి మహిళా పరస్పర సహకార సంఘం కార్యాలయంలో 2022--2023 వార్షిక బడ్జెట్ సమావేశం. స్వమాక్స్ సీఈవో సంగీతం విశ్వనాథం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షురాలు పి శివకుమారి అధ్యక్షతన 2022--2023 వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సహకార విద్యాధికారి సుధాకర్ పాల్గొన్నారు. స్వమాక్స్ లో పనిచేయు 10 మండలాల్లోని 600 మంది స్వర్ణముఖి మహిళా సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఆర్థిక సంవత్సరంలో 174 గ్రామాల్లో 1711 కుటుంబాల అవసరాల నిమిత్తం వారి ఆదాయాన్ని పెంపొందించేలా పాడి పశువులు, గొర్రెలు, వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు కొరకు 11,15,40000/- రూ లు, సహాయము అందించడమైనది. స్వమాక్స్ ఆర్థికేతర కార్యక్రమాలు అయినటువంటి ఆహార,ఆరోగ్య కార్యక్రమంలో,(పెరటి తోటలు పెంపకం). 500 కుటుంబాలకు పండ్లు,కూరగాయల విత్తనాలు అందించడమైనది. స్వమాక్స్ పని చేయు గ్రామాల్లో సభ్యుల పిల్లలు వారి విద్య ,ఉపాధి అవకాశాలపై వివిధ గ్రామాల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఈ క్రమంలో స్వమాక్స్ సీఈవో విశ్వనాథ్ మాట్లాడుతూ రాబోవు సంవత్సరంలో పొదుపు సంఘాలతో పాటు చదువు సంఘాలు కూడా ఏర్పాటు చేసి సభ్యుల పిల్లలకు నాణ్యమైన ఉన్నత చదువులు ఉద్యోగ అవకాశాల కొరకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు శివకుమారి ,నిర్మల, నాగలత, నారాయణమ్మ, హుస్సేన్ బీ,మరియు క్షేత్ర అధికారులు సుబ్రహ్మణ్యం, రవి, రామ నాథ రెడ్డి, ఉమా,కౌసల్య, యశోద, వినోద్,నిరంజన్, ఢిల్లీ రాజు, ప్రశాంత్, అంజప్ప, వెంకటేష్, శివ, రాజేష్, పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సక్రమంగా అమలయ్యేందుకు

రెవెన్యూ, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేయాలి

- రెవెన్యూ, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేయాలి
- పునరావాసం, పరిహారం అంశాలను వేగవంతం చేసేందుకు జెసి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు టౌన్, జూన్ 30, మనం న్యూస్ : ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సక్రమంగా అమలయ్యేందుకు రెవెన్యూ, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సజన అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలుకు సంబంధించిన జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలుకు సంబంధించి రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం మధ్య ఎలాంటి గ్యాప్ ఉండకూడదన్నారు. చట్టం అమ లులో భాగంగా కల్పించాల్సిన రిహాబిలిటేషన్, రిలీఫ్ అంశాలను వేగవంతం చేసేందుకు జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందులో సభ్యులుగా రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్స్, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్స్ సభ్యులుగా ఉంటారన్నారు..నెలకోసారి ఈ కమిటీ సమావేశం అయి, ఈ అంశాల పై సమీక్షిస్తారని అందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిఆర్ఓ, సాంఘిక సంక్షేమ శాఖ జెడిని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో ఎస్సీ కాలనీల్లో మాత్రమే సివిల్ రైట్స్ డే జరిపితే లక్ష్యం నెరవేరదని కలెక్టర్ పేర్కొన్నారు..ఎక్కడైతే వివక్ష జరుగుతుందో అక్కడ సమానత్వం గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, గ్రామంలోని అన్ని సామాజిక వర్గాల సమక్షంలో సివిల్ రైట్స్ డే జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజల హక్కులను పరిరక్షించే విధంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. చట్టం అమలులో కమిటీ సభ్యులకు, పోలీస్ అధికారులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దష్టికి తీసుకురావచ్చని కలెక్టర్ సూచించారు. రానున్న డివిఎంసి సమావేశాలను సమర్థవం తంగా నిర్వహించుకొని పెండింగ్ ఉన్న కేసులను నిర్ణీత గడువులో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ డే ఒక రోజు ను కేటాయించి నిర్వహిస్తామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ సభ్యులకు హామీ ఇచ్చారు. కమిటీ సభ్యులు శాంత కుమార్ మాట్లాడుతూ దేవనకొండ, పత్తికొండ మండలాల్లో ఏకలవ్య మోడల్ స్కూలు కోసం ప్రతిపాదనలు వచ్చాయని, అందుకు సంబంధించి భూసేకరణ పనులు పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

కమిటీ సభ్యులు చిటికెల శామ్యూల్ మాట్లాడుతూ నగరం లోని ఎస్సీ బాలికల 1,2 వసతిగహాల్లో ఉండి, కేవిఆర్ కళాశాలలో చదువుతున్న బాలికలకు వెళ్ళి వచ్చేందుకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, కస్తూరిబా పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించేలా చూడాలన్నారు. కమిటీ సభ్యులు సాయి ప్రదీప్ మాట్లాడుతూ గత సమావేశంలో జరిగిన అంశాలపై తీసుకున్న చర్యలపై సమీక్షించాలని, పెండింగ్ కేసుల ఫైల్స్ స్టేటస్ తెలుసు కునేందుకు డైలీ కేస్ వైజ్ రిజిస్టర్‌ను నిర్వహించాలని, రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ అంశాలపై రెవెన్యూ సిబ్బంది రిపోర్ట్ ఇవ్వాలని కోరారు. కమిటీ సభ్యులు రాజు మాట్లడుతూ కౌతాళం, మంత్రాలయం, ఆదోని ప్రాంతంలో ఎక్కువ శాతం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు అవుతున్నాయని, సివిల్ రైట్స్ డే పకడ్బందీగా నిర్వహించడం వల్ల కేసులు నమోదు కాకుండా తగ్గే అవకాశం ఉందని సూచించారు. ఎస్సీ కాలనీల్లో కాకుండా గ్రామం మధ్యలో సివిల్ రైట్స్ డే జరపాలని కోరారు.ఎస్సీ ఎస్టీ గ్రీవెన్స్ డే జరపాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. కమిటీ సభ్యులు ఊట్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఉలిందకొండ కొల్లంపల్లి తాండాల్లో ఇటుక పరిశ్రమలు ఉన్న కారణంగా వాటి ద్వారా వెలువడే పొగ పొలాల మీద పడి రైతులు ఇబ్బందికి గురవుతున్నారన్నారని కలెక్టర్ దష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా డివిజన్ల వారీగా ఎస్సీ, ఎస్టీ కేసుల వివరాల పురోగతిని డిఎస్పీలు కలెక్టర్ కు వివరించారు. వాటిని నిర్ణీత గడువులో పరిష్కరించాలని కలెక్టర్ వారిని ఆదేశించారు. అనంతరం నిర్వహించిన ప్రోహిబిషన్ ఆఫ్ మాన్యువల్ స్కావెంజింగ్ యాక్ట్ సమావేశంలో కమిటీ సభ్యులు బాబుజీ మాట్లాడుతూ విద్యా, ఉపాధి రంగాల్లో సఫాయి కర్మచారుల కుటుంబాలు చాలా వెనుకబడి ఉన్నాయని, వీటిని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్,డిఆర్ఓ నాగేశ్వర రావు, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జె.రంగలక్ష్మిదేవి, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ యుగంధర్ బాబు, డీఎస్పీలు, ఆర్డీవోలు, డివిఎంసి కమిటీ సభ్యులు రవిశాస్త్రి, ప్రభుదాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

నంద్యాల ప్రతినిధి, జూన్ 30, మనం న్యూస్ : బాల్య వివాహాలను నియంత్రించేందుకు ప్రత్యేక దష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల అధికారులను సూచించారు. శుక్రవారం సిఎస్ కార్యాలయం నుంచి వివిధ శాఖల కార్య దర్శులతో కలిసి బాల్యవివాహాల నియంత్రణ, పాఠశాలల్లో నాడు నేడు పనులు, ప్రాధాన్యత భవనాలు, జగనన్నకు చెబుదాం - జగనన్న సురక్ష అంశాలపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి ఆయా అంశాలలో ప్రగతి సాధనకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేను వేగవంతం చేసి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో జరిపించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీఈఓను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న కార్య కర్తలు, హెల్పర్ల పోస్టుల భర్తీకి ప్రభుత్వానికి పరిపాలనలు పంపి తదుపరి చర్యలు తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడిని కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డీఈవో సుధాకర్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాల నియంత్రణకు చర్యలు తీసుకోవడంతో పాటు వివాహాలు జరిపే పురోహితులు, పాస్టర్లు, ఖాజీలు కూడా నేరస్థులు అవుతారని వివరించాలని చెప్పారు. జిల్లాల్లో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా అమలు చేస్తున్న విద్య, వైద్యం సుస్థిర అభివద్ధి లక్ష్యాలు, జగనన్నకు చెబుదాం వంటి పథకాలను ప్రజలకు సంతప్తి స్థాయిలో లక్ష్యసాధన అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను నివారించే విధంగా ఫ్యామిలీ కాన్సెప్ట్ డాక్టర్లు తమ సందర్శనలో గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. మన బడి నాడు నేడు కింద పాఠశాలల్లో చేపడుతున్న అభివద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాలలో సిగ్నల్ అందకపోవడంపై ఆ ఏరియాలలో ఫోర్ జి టవర్స్ ఏర్పాటుకు సంబంధించి వచ్చే శుక్రవారం లోగా స్థలం అప్పగించాలని సూచించారు. ఎన్ సిడి సిడి సర్వే వంద శాతం పూర్తి చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ఆర్థికేతర వినతులు సంతప్తి స్థాయి పెంచేలా నాణ్యతతో సత్వరం పరిష్కరించాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం పక్కాగా జిల్లాలో అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు.

అంతర్ రాష్ట్ర కిడ్నాప్ ముఠా అరెస్ట్

- జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి

నంద్యాల ప్రతినిధి, జూన్ 30, మనం న్యూస్ : అంతర్ రాష్ట్ర కిడ్నాప్ ముఠా ను అరెస్ట్ చేసినట్లు నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కేసు ధర్యాప్తు లో బాగముగా నంద్యాల ఎస్పీ కె.రఘువీర్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకట రాముడు మరియు డోన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో, బేతంచెర్ల సిఐ ప్రియతమ్ రెడ్డి ఎస్ఐ లు శివ శంకర్ నాయక్, ప్యాపిలి రాకేశ్, నరేశ్, జగదీశ్వర రెడ్డి, కొలిమిగుండ్ల రమేశ్ రెడ్డి, హరినాథ రెడ్డి ఇంకా పోలీసు సిబ్బందితో మొత్తం నాలుగు బందాలుగా ఏర్పాటు చేసి కిడ్నాపర్సు కోసము ముమ్మర గాలింపు చర్యలు చేపట్టినారు. ఈ నాలుగు బందాలు డోన్ డిఎస్పి పర్యవేక్షణలో అదునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అనంతపురం, బాగేపల్లి, చిక్బల్లాపూర్, బెంగుళూరు, కోలార్, మైసూరు, తుమ్కూర్, మొదలగు ప్రదేశాలలో తిరిగి కిడ్నాపర్స్ కోసము ముమ్మర గాలింపులు జరుపుతుండగా జూన్ - 29 ఈ కేసులో ముద్దాయిల గురించి రాబడిన సమాచారము మేరకు గుత్తి మండలము బాట సుంకులమ్మ గుడి వద్ద సురేశ్ అనే వ్యక్తిని అదుపులోనికి తీసుకొని విచారించగా అతను తాను చేసిన నేరము గురించి ఒప్పుకున్నాడు. మిగిలిన ముద్దాయిల కోసము అనంతపురము జిల్లా చెన్నేకొత్తపల్లి మండలము, కోన మల్లికార్జున స్వామి గుడికి వెళ్ళు రస్తాలో కర్నాటక రాష్ట్రనికి చెందిన శ్రీనివాస్, ఖలందర్, అజయ్, విజయ్, భార్గవ్, ప్రభు, ప్రకాష్, రంజిత్ కుమార్ లను, ఆంధ్ర రాష్ట్రములోని ఉమ్మడి అనంతపురం జిల్లాకి చెందిన రవి కుమార్, రంజిత్ కుమార్, వాళ్ళను అదుపులోనికి తీసుకొని విచారించగ వాళ్ళు కూడా తాము చేసిన నేరమును అంగీకరించారు.ఈ నేరము చెయ్యడానికి వారి వాటగా రాబడిన 40 లక్షల రూపాయల నగదును, నేరము చేయు క్రమములో ఉపయోగించిన నాలుగు కార్లను మూడు సెల్ ఫోన్‌లను, ఒక కత్తిని స్వాదినము చేసుకోవడమైనది. ఈ కేసులో ముద్దా యిలు కేవలము తాము త్వరగా ఆర్థికముగా స్థిరపడాలనే ఉద్దేశ్యముతో బాగా డబ్బులు ఉన్న వ్యక్తి అయిన బనగానపల్లే కు చెందిన వినాయక రెడ్డిని ఎంచుకొని అతని ఇంటి వద్ద రెక్కి చేసి అతని కదలికలు గమనించి పక్క పథకం ప్రకారము జూన్ 5 నాడు వినాయక రెడ్డి తన సొంత వాహనములో బేతంచెర్ల వైపు పోవడం గమనించి, తాము ముందుగా అనుకున్న పథకం ప్రకారము బేతంచెర్ల మండలము సీతరామపురం మెట్ట దాటిన తరువాత వినాయక రెడ్డి ని తాము తెచ్చుకున్న వాహనా లలో అడ్డగించి వినాయక రెడ్డిని, అతని కొడుకు భరత్ కుమార్ రెడ్డి లను, కిడ్నాప్ చేయుటకు ప్రయత్నించగా అడ్డము వచ్చిన డ్రైవరు సాయినాథ్ రెడ్డిని కూడా కిడ్నాప్ చేయడమైనది. వారి వద్ద నుంచి 40 లక్షల రూపాయలు నగదు,నాలుగు కార్లు ,మూడు సెల్ ఫోన్‌లు ,ఒక కత్తి స్వాదినపరచుకున్నరు. ఈ కేసులో ప్రతిభ కనపరచిన డోన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో, బేతంచెర్ల సిఐ ప్రియతమ్ రెడ్డి , ఎస్ఐ శివ శంకర్ నాయక్, ప్యాపిలి ఎస్ఐ రాకేశ్, ఎస్ఐ లు నరేశ్,జగదీశ్వర రెడ్డి, కొలిమిగుండ్ల రమేశ్ రెడ్డి, హరినాథ రెడ్డి పోలీసు సిబ్బంది అయిన దస్తగిరి, గురుబాబు, శ్రీకాంత్, రాజ భాస్కర్ సురేష్ చిన్న వెంకటేశ్వర్లు విశ్వేశ్వరయ్య, జాకీర్, మధు, శేఖర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

పదవ తరగతి ఉత్తీర్ణులకు.. ఎస్ఎస్వి యూత్ ఆధ్వర్యంలో ప్రతిభ బహుమతులు అందజేత

- క్రమశిక్షణ, లక్ష్యంతో చదివితే విజయం మీ సొంతం, ఎంఈఓలు, ఉపాధ్యాయులు

హోలగుంద, జూన్ 30, మనం న్యూస్ : హోలగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్.ఎస్. వి యూత్ ఆధ్వ ర్యంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన అన్ని పాఠశాలల మొదటి మరియు రెండవ స్థానంలో నిలిచిన విద్యా ర్థులకు ప్రతిభ బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ-1 ఈరన్న, ఎంఈఓ-2 జగన్నాత్ మరియు ఉన్నత పాఠశాల చైర్మన్ సిద్ధప్ప, అన్ని పాఠ శాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కెజిబివి పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు కూడా ఇష్టం తో ఒక లక్ష్యాన్ని పెట్టుకొని చదవాలన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి కూడా క్రమశిక్షణతో చదువుకోవాలి ఉన్నత స్థానానికి ఎదిగి తల్లి దండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని కోరారు. అనంతరం విద్యా ర్థులకు ఎంఈఓలు, ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్, పాఠశాల కమిటీ సభ్యుల చేతుల మీదుగా లెగుంద, హెబ్బటం, గజ్జెహళ్లి, ఎల్లార్తి, ఇంగలదహాల్ పాఠశాలల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లెగుంద ఎన్ఎండి నజీర్ అహ్మద్,ఎల్లార్తి శివ శంకర్ రెడ్డి, ఎస్.ఎస్. వి యూత్ గిరి, షబ్బీర్,సీనియర్ ఉపాధ్యాయులు కబీర్, పాఠశాల చైర్మన్ సిద్ధప్ప,పాఠశాల కమిటీ సభ్యులు మంగన్న, వెంకటేష్, చంద్రశేఖర్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు మల్లికార్జున విద్యార్థుల తల్లిదండ్రులు కెజిబివి పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మదనపల్లి మార్కెట్ నుండి 11 టన్నుల టమాటాలు రైతు బజారుకు తరలింపు

- కిలో 50 చొప్పున వినియోగదారులకు అమ్మకాలు
- మార్కెట్ యార్డ్ సెక్రెటరీ అభిలాష్

మదనపల్లి ప్రతినిధి, జూన్ 30, మనం న్యూస్: టమోటా ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు మదనపల్లి మార్కెట్ శాఖ సెక్రెటరీ తెలిపారు. శుక్రవారం మదనపల్లి మార్కెట్ నుండి విజయవాడకు పదకొండు టన్నుల టమాటాలను వాహనాల ద్వారా తరలించారని చెప్పారు. ఈ టమాటాలను రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఉన్న రైతు బజార్లలో కిలో 50 రూపాయలకే వినియోగదారులకు అమ్ముతున్నట్లు తెలిపారు. ధరలు ఎక్కువగా ఉండేంతవరకు మదనపల్లి మార్కెట్ నుండి రైతు బజార్లకు టమోటాలను తరలిస్తున్నట్లు చెప్పారు. రైతు బజార్లలో 50 రూపాయలకే కిలో చొప్పున రాష్ట్ర ప్రభుత్వం విక్రయిస్తున్నట్లు తెలిపారు.

రిటైర్‌మెంట్ గురించి భారత స్టార్

ఫుట్‌బాలర్ కీలక వ్యాఖ్యలు..

మరో రికార్డుపై కన్నేసిన ఛెత్రీ

భారత స్టార్ ఫుట్‌బాలర్ సునీల్ ఛెత్రీ స్వదేశంలో జరుగుతున్న దక్షిణాసియా చాంపియన్షిప్ లో అదరగొడుతున్నాడు. పాకిస్థాన్‌పై హ్యాట్రిక్ గోల్స్ కొట్టిన అతను జట్టును సెమీస్‌కు చేర్చాడు. తాజాగా అతను తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇప్పట్లో ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలకాలనే ఆలోచన తనకు లేదని అన్నాడు. 'దేశం తరఫున నా ఆఖరి మ్యాచ్ ఎప్పుడనేది ఇప్పుడే చెప్పలేను. అయితే.. జట్టుకు నా వంతు సహకారం అందిస్తున్నానా? లేదా? అనేది ఎప్పటికప్పుడు విశ్లేషించుకుంటా. కుటుంబసభ్యులు పదే పదే రిటైర్‌మెంట్ గురించి అడుగుతుంటారు. అప్పుడు వాళ్లకు నా ఫుట్‌బాల్ గణాంకాలు చూపిస్తా' అని ఛెత్రీ తెలిపాడు. టీమిండియా ఫుట్‌బాల్‌కు ప్రపంచ గుర్తింపు తెచ్చిన ఘనత కచ్చితంగా ఛెత్రీకి చెందుతుంది. మరో విషయం ఏంటంటే అతడి కెప్టెన్సీలో భారత జట్టు తన ఫిఫా ర్యాంకింగ్ మెరుగుపరుచుకుంది. ఐదేళ్ల తర్వాత వందలోపు ర్యాంకు సాధించింది. శాఫ్ చాంపియన్షిప్ ముందు టీమిండియా 101వ ర్యాంక్లో ఉండేది. ప్రస్తుతం వందో స్థానంలో నిలిచింది.

ఒక్క గోల్ కొడితే..

మరోవైపు.. ఈ టోర్నీలో ఇప్పటికే 22 గోల్స్ కొట్టిన ఛెత్రీ మరో రికార్డుపై కన్నేశాడు. భారత కెప్టెన్ ఒక్క గోల్ కొడితే మాల్దివ్స్ లెజెండ్ అలీ అష్ఫక్ సరసన చేరతాడు. అష్ఫక్ 23 గోల్స్‌తో టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం ఛెత్రీ ఖాతాలో 22 గోల్స్ ఉన్నాయి. శాఫ్ చాంపియన్షిప్‌లో భారత జట్టు సెమీ ఫైనల్కు దూసుకెళ్లింది. ఫైనల్ బెర్త్ కోసం రేపు సాయంత్రం లెబనాన్ జట్టును ఢీ కొట్టనుంది.

మళ్లీ రాకెట్ పట్టనున్న మాజీ వరల్డ్ నంబర్ 1

మాజీ వరల్డ్ నంబర్ 1 కరోలినే వోజ్నియాకి మళ్లీ రాకెట్ పట్టనుంది. మూడేళ్ల క్రితం టెన్నిస్కు వీడ్కోలు పలికిన ఆమె తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటు న్నట్టు తెలిపింది. అవును.. ఈ ఏడాది ఆగస్టులో జరగబోయే యూఎస్ ఓపెన్‌లో ఆడతానని ఈ డెన్మార్క్ ప్లేయర్ ప్రకటించింది. ఆమె రీ-ఎంట్రీ ఇవ్వడం వెనక ఓ కారణం ఉంది. అదేంటంటే..? వయసుతో సంబంధం లేకుండా ఏదైనా సాధించవచ్చని తన పిల్లలకు చెప్పాలనే తాపత్రయం దాగుంది. అవును.. ఇదే విషయాన్ని ఆమె తన ట్విట్టర్ పోస్ట్ ద్వారా వెల్లడించింది. 'మూడేళ్ల క్రితం.. నేను అనుకున్నవన్నీ సాధించాను. దాంతో, ప్రొఫెషనల్ టెన్నిస్ నుంచి తప్పుకున్నా. తల్లిని అయ్యాను. నా ఇద్దరు పిల్లలతో గడపడం కోసం కొంత బ్రేక్ తీసుకోవాలని నిర్ణయించుకున్నా. అయితే.. గత ఏడాది ఒక రోజు రెండు సెషన్ల టెన్నిస్ ఆడాను. మునపటి కంటే మెరుగ్గా బంతిని కొడుతున్నట్టు అనిపించింది. అంతే.. ఆక్షణమే మళ్లీ కోర్టులో అడుగుపెట్టాలని డిసైడ్ అయ్యాను' అని వోజ్నియాకి చెప్పుకొచ్చింది.

ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్

అంతేకాదు యూఎస్ ఓపెన్ కోసం తాను ఎంతగానో ఎదురుచూస్తున్నట్టు ఆమె తెలిపింది. 'న్యూయార్క్ వాతావరణం బాగుంటుంది. అక్కడి అభిమానులు ఎంతో షుషారుగా ఉంటారు. మరో విషయం ఏంటంటే.. అక్కడ నేను గతంలో ఎన్నో మ్యాచ్లు ఆడాను' అని వోజ్నియాకి చెప్పింది. ప్రస్తుతం ఆమెకు 32 ఏళ్లు. వోజ్నియాకి 2000 సంవత్సరంలో ఆటకు అల్విదా చెప్పింది. ఈ మాజీ వరల్ నంబర్ 1 ఖాతాలో ఒక గ్రాండ్స్లామ్ ఉంది. 2018లో ఆమె ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్గా అవతరించింది. ఈ ఏడాది యూఎస్ ఓపెన్ ఆగస్టు 28న మొదలై సెప్టెంబర్ 10న ముగియనుంది.

మెస్సీ మరో ఘనత..

ఆ ఒక్క గోల్‌తో అవార్డు కొల్లగొట్టాడు!

ఫుట్‌బాల్ దిగ్గజాల్లో ఒకడైన లియోనల్ మెస్సీ మరో ఘనత సాధించాడు. ఈ ఏడాది 'చాంపియన్స్ లీగ్ గోల్ ఆఫ్ ది సీజన్' అవార్డు సొంతం చేసుకున్నాడు. రియల్ మాడ్రిడ్ ఆటగాడు వినిసియస్ జూనియర్, ఎర్లింగ్ హాలాండ్‌లను వెనక్కి నెట్టి మరీ మెస్సీ ఈ అవార్డు దక్కించుకున్నాడు. పీఎస్జీ క్లబ్ తరఫున ఆడిన సమయంలో బెన్ఫికా జట్టుపై చేసిన గోల్ అతడికి ఈ అవార్డు తెచ్చిపెట్టింది. ఆ మ్యాచ్లో మెస్సీ ఎడమ కాలితో బంతిని గోల్ పోస్టుకి పంపాడు.మెస్సీ వచ్చే సీజన్లో కొత్త క్లబ్కు ఆడనున్నాడు. పీఎస్జీతో రెండేళ్ల కాంట్రాక్టు ముగియడంతో అతను ఈమధ్యే అమెరికాకు చెందిన ఇంటర్ మియామి క్లబ్కు మారాడు. అతడిని దక్కించుకునేందుకు బార్సిలోనా, సౌదీ అరేబియాకు చెందిన అల్ హిలాల్ ప్రయత్నించాను.కానీ, మెస్సీ మాత్రం వీటిని కాదని ఇంటర్ మియామికి ఓకే చెప్పాడు. మేజర్ సాకర్ లీగ్‌లో ఆడేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాడు. అక్కడ అర్జెంటీనా, బార్సిలోనా మాజీ కోచ్ గెరార్డ్ టాటా మర్టినో దగ్గర తన ఆటను మరింత మెరుగుపరుచుకోనున్నాడు. ఈ స్టార్ ప్లేయర్ నిరుడు అర్జెంటీనాకు వరల్ కప్ అందించిన విషయం తెలిసిందే. ఉత్కంఠ రేపిన ఫైనల్ పోరులో మెస్సీ జట్టు 4-2తో ఫ్రాన్స్ను చిత్తు చేసింది. కైలియన్ ఎంబాపే హ్యాట్రిక్ గోల్స్తో భయపెట్టినా కూడా జట్టును గెలిపించలేకపోయాడు.

ప్రభాస్ సినిమాకు ఊహించని టైటిల్..

ఫ్యాన్స్ రియాక్షన్ ఎలా ఉంటుందో?

ప్రభాస్ ఓ వైపు భారీ బడ్జెట్ సినిమాలు చేస్తూనే మరో వైపు మారుతితో ఓ మిడ్ రేంజ్ సినిమా చేస్తున్నాడు. చడి చప్పుడు లేకుండా ఆ సినిమా షూటింగ్ జరుగుతుంది. ప్రభాస్ కూడా ఈ సినిమా కోసం స్పెషల్గా డేట్స్ ప్లాన్ చేసుకోకుండా వీలైనప్పుడల్లా షూటింగ్‌లో పాల్గొంటూ సినిమాను పూర్తి చేస్తున్నాడట. ఇక ఈ ప్రాజెక్ట్‌పై ముందు నుంచే ఎక్కడలేని వ్యతిరేకత వచ్చింది. ప్రభాస్ లాంటి పాన్ ఇండియా హీరో.. వరుస ఫ్లాపుల్లో ఉన్న మారుతితో సినిమా చేస్తున్నాడని తెలియ డంతో ప్రభాస్ అభిమానులు ఊగిపోయారు. ఈ ప్రాజెక్ట్ క్యాన్సిల్ చేయాలని ట్విట్టర్లో హ్యాష్‌ట్యాగును సైతం ట్రెండ్ చేశారు. కానీ ప్రభాస్ అవేమి పట్టించుకోకుండా ఈ సినిమాను సైలెంట్‌గా పూర్తి చేస్తున్నాడు. అయితే ఆ మధ్య ఈ సినిమా సెట్స్ నుండి లీకైన ఫోటోలు అభిమానులను తెగ ఆకట్టుకున్నాయి. బియర్డ్ లుక్.. టీ షర్ట్ పైన చెక్స్ షర్ట్ వేసుకున్న ఫోటోతో ప్రభాస్ ఫ్యాన్స్ పండగ చేసుకున్నారు. ఆనాటి నుంచి కాస్త ట్రోలింగ్ తగ్గింది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమాకు ముందుగా రాజా డిలక్స్ అనే టైటిల్ను పరిశీలనలో ఉంచినట్లు వార్తలు వచ్చాయి. ఇక ఈ మధ్య రాజా డిలక్స్ను కాస్త రాయల్గా పేరు మార్చినట్లు కూడా నెట్టింట తెగ చర్చలు జరిగాయి. అయితే తాజాగా ఈ సినిమా అంబాసిడర్ అనే పేరును చిత్రయూనిట్ ఫిక్స్ చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.

మెగా ప్రిన్సెస్ పేరు ప్రకటించిన మెగాస్టార్

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, ఉపాసన దంపతులు జూన్ 20న తల్లిదండ్రులయ్యారు. జూబ్లీహిల్స్‌లోని అపోలో హాస్పిటల్లో ఉపాసన పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. మెగా ప్రిన్సెస్ రాకతో అటు కొణిదెల, ఇటు కామినేని కుటుంబాలలో సంబరాలు అంబరాన్నంటాయి. ఇక శుక్రవారం రోజున మెగా ప్రిన్సెస్ బారసాల వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. కాగా తాజాగా చిరు తన మనవరాలి పేరును ప్రకటించాడు.చిరంజీవి తన మనవరాలకు క్లీంకారా కొణిదెల అనే పేరును నామకరణం చేసినట్లు వెల్లడించాడు.లలితా సహస్ర నామం నుంచి ఈ పేరును తీసుకున్నట్లు మెగాస్టార్ తెలిపాడు. క్లీంకార ప్రకృతి స్వరూపాన్ని, అమ్మవారి అత్యున్నత శక్తిని ఇది సూచిస్తుందని, మా చిన్న యువరాణి ఇలాంటి లక్షణాలతో ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నట్లు చిరు ట్వీట్ చేశాడు. ఈ మేరకు మనవరాలితో కలిసి దిగిన ఫోటోను అభిమానులతో పంచుకున్నాడు.

మనం సినిమా
manamcinema

గోల్డెన్ గౌన్‌లో

జాన్వీ జిగేల్..

జాన్వీ కపూర్ జిగేల్మంటోంది. ఉల్జా షూటింగ్ కోసం లండన్‌లో ఉన్న ఆ క్యూటీ అక్కడ జరిగిన యానిబాల్ బాల్ ఈవెంట్‌లో పాల్గొన్నది. ఎలిఫెంట్ ఫ్యామిలీ వన్యసంరక్షణ కేంద్రానికి చెందిన 20వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ప్రోగ్రాంలో జాన్వీ తళుక్కుమన్నది. సెన్సేషన్ లుక్‌లో ఉన్న ఆ బ్యూటీ ఆ ఈవెంట్‌కు చెందిన ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది. మేటి డిజైనర్ మనీశ్ మల్హోత్రా ఆ గోల్డెన్ గౌన్ డిజైన్ చేశారు. మహారాజా లయాన్ మాస్క్ డ్రెస్సుతో జాన్వీ కపూర్ ధగధగ మెరిసిపోతున్నట్లు మనీశ్ మల్హోత్రా రియాక్ట్ అయ్యారు. యానిమల్ బాల్ షోలో సబ్యసాచి ముఖర్జీ, అనితా దోంగ్రే లాంటి ఫేమస్ డిజైనర్లు కూడా తమ వర్కును ప్రజెంట్ చేశారు. జాన్వీ కొత్త లుక్, అవతార్‌ను చూసిన మేటి డిజైనర్లు ఆ నటిపై ప్రశంసలు కురిపించారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.